సంపుటం 18 సంచిక 195 రిజిస్టరు నం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైద్రాబాదు 20-8-1960 శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు: 7 నయాపైసలు

రవాణా సమాచార్
ఎడిటర్: జి ల్లేపల్లి భాస్కరరావు
ఆంధ్రప్రదేశమందు తెలుగులో ప్రచురింపబడు ఒకే ఒక రవాణా సమస్యలకు సంబంధించిన మాస పత్రిక.
సంవత్సర చందా ... రు. 8-00
విడి పత్రిక ... న. పై. 25.
ఆంధ్రప్రదేశ్ యందన్ని "హిగిన్ బాథమ్స్" రైల్వే బుక్ స్టాల్సులోను, లోకల్ బుక్ స్టాల్సులోను దొరుకును. ఏజంట్లు లేని ప్రదేశమందు ఏజంట్లు కావలెను.
ప్రకటన రేట్లకు వివరాలకు:
మేనేజర్, "రవాణా సమాచార్" విజయవాడ-2.

సిక్కిం లాటరీ
ముగింపు తేది: 12-9-60 కలుపు తేది: 24-9-60
మొదటిబహుమతి రు 30,000 లు లగాయతు రు 20 లు వర్కు 787 బహుమతులు టిక్కెట్టు రు. 1-15. 3 టిక్కెట్లు రు. 2-65 7 టిక్కెట్లు రు. 5-40. 10 టిక్కెట్లు రు.7-15 15 టిక్కెట్లు రు.10-15. 19 టిక్కెట్లు రు 12లు కల్లికోట లాటరీ టిక్కెట్లు కూడా పై రేట్లకు సప్లయిచేయబడును. రిజిస్టర్డు పోస్టుద్వారా టికెట్లుకావలసినవారికి రు. 0-61 న.పై అదనము
SANNIDHANAM VENKATESWARLU.
Kaleswara Rao Road, VIJAYAWADA- 2. A. P.

101294

వానలులేక, చెరువులెండి, పైర్లుమాడి, ప్రతిచోటా క్షామస్థితి

తెలంగాణ నలుమూలలనుండి ఆందోళన కరమైన వార్తలు

పశుగ్రాసానికేకాక మంచినీటికి కూడా కరువు రాగల సూచనలు

(మా విలేఖరులనుండి)

హైద్రాబాద్, ఆగస్టు 19

తెలంగాణా జిల్లాలన్నింటా వర్షాలు కురియక పైర్లు దెబ్బతిన్నవనీ, ఉన్నంతమేరకు పంటలకు పురుగు కాటుకూడా సంభవిస్తున్నదనీ, ప్రతిచెరువు ప్రతిబావి యెండిపోయి మంచినీటి కరవు కూడా ఏర్పడుతున్నదనీ పలుతావులనుండి తెలుస్తున్నది. పశుగ్రాసానికి చాల ఇబ్బందిగా ఉంటున్నదట.

వివిధప్రదేశాలనుండి అక్కడిపరిస్థితులను కాటకానికి దారితీస్తున్న వాతావరణాన్ని పేర్కొంటూ మా విలేఖరులు పంపినవార్తలను యీ దిగువ పొందువరుస్తున్నాం-

ఇబ్రాహింపట్నం తాలూకాలో రెండునెలలుగా వర్షాలులేవు

ఇబ్రాహింపట్నం, ఆగస్టు 19: ఇబ్రాహింపట్నం తాలూకా పలు ప్రాంతాలలో వర్షాలు లేనందువలన వ్యవసాయదారులు, కూలీలు భయపడుతున్నారు.

ఇబ్రాహింపట్నం తాలూకా మొత్తం ప్రాంతాలలో రెండు నెలల నుంచి వర్షాలులేక తొలిసారి వర్షాలకు కొన్ని తోట్లలో పునాసలు వేసియుండిరి. పునాసలు వేసినంతవరకు చేతుచేనగ జొన్నలు, సద్దలు మొత్తానికి యెండి దుబ్బు భూములు అయినవి బావులక్రింద ముఖ్యంగా ఇంబ్రాహింపట్నం తాలూకా చెరువుక్రింద సాగుచేస్తున్న పరిపంటలకు సరియైన నీరు లేనందువలన నష్టపడే పరిస్థితి అగుపడుచున్నది.

ఇటీవల తాలూకాలో గడ్డికంచెలు ఒక లక్ష రూపాయిలవరకు వేలం అయినవి. కాని గడ్డికంచెలో వర్షాలు లేనందువలన భూమియే అగుపడుచున్నది. గడ్డి పెరగనందున పశువులకు చాల యిబ్బంది జరుగుచున్నది. కంచెలుతీసుకున్న ముస్తాజర్లు భీతిచెందుచున్నారు. కనుక ప్రభుత్వము యీ దిగువ అంశములపై సహాయము చేయగలరని కోరుచున్నాము.

ఇబ్రాహింపట్నం తాలూకాలో గల పెద్దచెరువుకు చాల పాత కాలువ వున్నది. కాని అది వాడుకలోలేదు ఆ కాలువ మరమ్మత్ చేయించినచో చాలమంది కూలీలకు పని లభించి నీటి సరఫరా సౌకర్యం యేర్పడుతుందని సూచించబడుతున్నది. చౌకదుకాణాలు రోడ్ల నిర్మాణం కూడా ప్రతిపాదించుతున్నారు. రైతుల పన్నులు, ముస్తాజర్ల కిస్తీలు మాఫీచేయించాలనికూడా కోరబడుతున్నది.

భువనగిరి తాలూకాలో ఎండిపోతున్న వరి నార్లు

భువనగిరి, ఆగస్టు 19: భువనగిరి మండలికాంగ్రెసు అధ్యక్షులు శ్రీ హన్మంతరావు ఇలా తెల్పుచున్నారు

ఈ సంవత్సరము ఆరంభమునుండి వర్షములు కురువక రైతులకు పెక్కు నష్టములు పశువుల మేతకు కష్టములు సంభవించినవి. ప్రథమకార్తిలో కొద్దిగా వర్షములుపడిన ఫలితముగా పునాసపైరులు కొన్ని మాత్రము విత్తనము వేయటము జరిగినది. వరి పైరులకు నార్లు పోసుకోవటము మాత్రమే జరిగినవి. వరినార్లకు బావులలో మోటలవలన పారించుటకు యత్నించినను నీరు లభించక మేత దొరకని పశువులు మోటలాగలేని పరిస్థితులలో ఉండుటచే నార్లు ఎండిపోవుచున్నవి.

ప్రభుత్వము తగు చర్య గైకొని బీదరైతు ప్రజానీకము శ్రేయస్సు దృష్ట్యా యీ సంవత్సరము భూమిశిస్తు మాఫీచేయుచు చౌకదుకాణముల ద్వారా ఆహార ధాన్యములు అందజేయుటకు తగు యేర్పాట్లు జరుపవలెనని కోరుతున్నారు.

రామన్నపేటతాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలి

నల్గొండ, ఆగస్టు 19: నల్లగొండ డి.సి.సి. సభ్యులు శ్రీ వి. రామనోహర్ ఒక ప్రకటనలో ఇలా తెలియజేస్తున్నారు: "రామన్నపేటతాలూకా మూడుజిల్లాకులలో, రెండవజిల్లాకులో కొన్నిగ్రామాలలో, అనగా చౌటుప్పల పంచాయితిసమితిలోమృగశిరకార్తె ఆసాంతము పెద్దపెట్టున వర్షములు కురియుటవలన ప్రాణనష్టములతో పాటు వ్యావసాయికనష్టముకూడా జరిగినవిషయము ఎల్లరెరిగినదేమిగతా రెండుజిల్లాకులలో మొదటినుండి వర్షాభావం వలన ప్రజలు చాలాబాధపడుచున్నారు. కొన్నికొన్ని ప్రాంతములలో మొదట ఒకటి, రెండు వర్షములు కురిసి తదుపరి మరల వర్షములు కురియనందున వేసినపైరులు ఎండిపోవడము బీళ్ళలో గడ్డి మొలవక పశుగ్రాసమునకు కూడా కొరత ఏర్పడింది. సజ్జ, జొన్న, పెసర మొదలగు పైరులపై ఒకవిధమయిన క్రిమిజాతి విజృంభించి కొద్దిపాటి పంటకూడా రైతులచేతికి రాకుండా పోయేపరిస్థితి ఏర్పడుచున్నది- ఈ తాలూకాలో ముఖ్యముగా రైతులు వరిపంటలపై ఆధారపడియున్నారు- వర్షాభావం వలన బావులలో నీరుకూడా దొరుకుట దుర్లభమగుచున్నది- ఈతాలూకాలో ఆసఫ్ నెహర్ నుండి వచ్చు నీటితో సుమారు 5 000 యకరముల భూమి సేద్యంచేయబడుతుంది- కాని ఈసంవత్సరము అదనుపై ఆసఫ్ నెహర్ లో నీరు ప్రవహించక ఈ కాల్వక్రిందగల ఆయకట్టుదారులు సాంబవరి నార్లు పోసుకొనిన, అవి ఎండిపోయినఉదాహరణలుఎన్నియో ఉన్నవి-

అధికారులను తాలూకానలుమూలల కంపి తాలూకాను కరువుప్రాంతముగా ప్రకటించుటకు ప్రభుత్వము పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను- కరువుపరిస్థితి నెదుర్కొడానికి రాజకీయపార్టీలన్నీ కలిసి పనిచేయాలని కూడా సూచిస్తున్నాను"

నారాయణపురం బ్లాకు ప్రాంతంలో కాటక పరిస్థితి

గుజ్జ, ఆగస్టు 19: నల్లగొండ తాలూకా నారాయణపురం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మాణిక్యాల లక్ష్మయ్య నాయుడుగారు ఇలా తెలియచేయుచున్నారు.

ఈసంవత్సరం మొదటినుండివర్షాలు సరిగ్గా లేక రైతులు పెక్కునష్టములకు గురియగుచున్నారు. ఆరుద్ర కార్తె చివరి రోజులలో కొద్దిగావర్షించిన ఫలితముగా కొన్ని మెట్టపైరులు వేయడం జరిగినది. ఇప్పుడు వర్షాభావమువల్ల గుజ్జ, కొంపల్లి, సర్వేలు మొదలగు ప్రాంతములందు జొన్న, సజ్జ, కొర్రి పూర్తిగా ఎండిపోయినవి. కొన్ని గ్రామాలలో మిరపనారుకు మిడత, బొంతపురుగు మొదలగు కీటకములు పడి సర్వనాశనముచేసినవి. పశువులకు మేత బీద రైతులకు కూలీలకు తిను

(చివరపేజి చూడుడు)

రాయలసీమలో తీవ్ర కాటక స్థితి

ప్రభుత్వానికి మాజీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సూచనలు

హైద్రాబాద్, ఆగస్టు 19: రాష్ట్రములో వర్షాభావపరిస్థితులవల్ల తీవ్రముగా నష్టపోయినవారికి- ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు సహాయం పొందడానికి కేంద్రంనుండి సహాయం పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని యీవేళ మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి సూచించారు

సబ్సిడీ రేటుకుగాని లేదా ఉచితంగానేకాని గుంటూరు నెల్లూరు నుండి పశుగ్రాసంతో వర్షాభావ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ళు నడిపించేట్లు చూడాలని కూడా ఆయన అన్నారు. ఒక్క కృష్ణా గోదావరి జిల్లాలో తప్ప మిగిలిన అన్నిప్రాంతాలలో యీయేడాది పంటలు చెడిపోయినందున యీయేడాది చెడు సంవత్సరంగానే ఉన్నట్లు తోస్తున్నదని ఆయన అన్నారు.

కడప, చిత్తూరు, అనంతపూర్ జిల్లాల్లో చాలా కాటకస్థితి ఏర్పడినట్లు శ్రీతిమ్మారెడ్డి చెప్పారు.

టాక్టర్లు, బుల్ డోజర్లు, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి, వరదల ప్రాంతములో వర్షపునీటిని నిలిపిఉంచి కరువు ప్రాంతాలకు సరఫరా, భూసార సంరక్షణ, బోర్ బావులు: ప్రస్తుత బావులు పూడికతీయించడం మున్నగు కార్యక్రమాలన్ని ప్రభుత్వం చేపట్టాలని ఆయన సూచించారు

రష్యాచే రెండో అంతరిక్షనౌక ప్రయోగం

రెండుకుక్కలు మరికొన్ని జంతువులతో సహా

మాస్కో, ఆగస్టు 19

రెండో కాస్మిక్ అంతరిక్ష నౌకను యీవేళరష్యాప్రయోగించింది.

ఆ అంతరిక్షనౌకలో ప్రయోగపూర్వక సమాచార సేకరణనిమిత్తం బ్రైల్కా, బెల్కా అను పేర్లుగల రెండు కుక్కలు మరికొన్ని జంతువులు కూడా ఉన్నాయి- ఈ అంతరిక్షనౌక బరువు4న్నరటన్నులు అది 200మైళ్ళు ఎత్తుకుపోయి తనపరిధిలోపరిభ్రమిస్తూ 90.9 నిమిషాలకొకసారిభూమిచుట్టూ తిరుగుతున్నది.

ఈ అంతరిక్షనౌకలో టెలివిజన్ ట్రాన్స్‌మిషన్ యంత్రాలుకూడా ఉంచబడ్డాయి

ఇందులోని క్యాబిన్‌లు భద్రంగా తిరిగి భూమికి చేరుకొనే అవకాశం పరిశీలించేందుకు యీప్రయోగం ఉద్దేశించబడింది.

రోజుకు తలకు ఒక కోడి గ్రుడ్డు

తృతీయ ప్రణాళికా కాలంలో ఉత్పత్తి మూడు రెట్లు పెరుగుతుందట

న్యూఢిల్లీ, ఆగస్టు 19

దేశ జనాభాలో కోడి గ్రుడ్లు తినేవారికి రోజుకు ఒక్కొక్కనికి కనీసం ఒక కోడి గ్రుడ్డు అయినా అందేటట్లు చూడడమే ప్రభుత్వ అంతిమలక్ష్యమని గురువారంనాడు యిక్కడ రాష్ట్ర కోళ్ళ పోషణ అభివృద్ధిశాఖోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి, శ్రీ కిషన్ చంద్ అన్నారు. ఎక్కువ కేలోరీలుగల సమపాళ్ళతో కూడిన భోజనం ద్వారా ప్రజలపోషణప్రమాణాలను పెంపొందించే బృహత్ప్రణాళికలో ఇది ఒక భాగం అన్నారుఆయన.

ఇప్పుడు సాలీనా 2.0 కోట్ల కోడి గ్రుడ్లు ఉత్పత్తి అవుతున్నాయనీ, తృతీయ ప్రణాళికాకాలంలో ఆఉత్పత్తిని 672 కోట్లకు పెంచాలని తలపెట్టబడిందని ఆయన తెలియజేశారు జనాభాలో సగం మంది గ్రుడ్లు తింటారనుకుంటే, సాలీనా ఒక్కొక్కరికి 30 గ్రుడ్లు అందుతాయి.

పీటికి తోడు, తృతీయ ప్రణాళిక ఆఖరయ్యేనాటికి 9 కోట్ల కూర కోళ్లు కూడావుంటాయి. ద్వితీయ ప్రణాళిక ఆఖరునాటికి ఆ సంఖ్య 4 న్నర కోట్లు.

23న ప్రదేశ్ డేలిగేట్ల సమావేశం

విభేదాల పరిష్కారానికై ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పూనిక

హైద్రాబాద్, ఆగస్టు 19

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశము ఒకటి యీ నెల 28న ఫీఖానాలోని తన స్వగృహం శ్రీసదన్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఏర్పాటు చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలకమిటీ ఎన్నికవ్యవహారములో పెరిగిపోయిన విభేదాలను సర్దుబాటుచేసే ఉద్దేశంతో యీ సమావేశం తానే స్వాటు చేస్తున్నట్లు శ్రీ రంగారెడ్డి తెలిపారు

ప్రస్తుత విభేదాల పరిష్కారానికై మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ 22వ తేదీన వస్తున్నారు సమస్య పరిష్కారము కావడము ప్రతినిధులమీద ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు దృష్ట్యా విభేదాలు తొలగడము అఖిలపక్షీయము కాబట్టి తాను డెలిగేట్ల సమావేశము 28న సాయంత్రం 4 గంటలకు తన ఇంట ఏర్పాటు చేశానని ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి నేడు ప్రకటన చేశారు. వ్యక్తిగతముగా ఒకవేళ ఆహ్వానాలు అందనివారుంటే వారు యీ ప్రకటనే ఆహ్వానముగా భావించి సమావేశానికి హాజరై విభేదాల పరిష్కారానికి తోడ్పడాలిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి - వాల్తేరుల మధ్య జంటరైలుమార్గం

రాజమండ్రి - ద్వారపూడి జంట రైలుమార్గం ఇంచుమించు పూర్తయిందట

న్యూఢిల్లీ, ఆగస్టు 19

రాజమండ్రి - ద్వారపూడిమధ్య 12 1/2 మైళ్ళ నిడివైన జంట రైలు మార్గం నిర్మాణంయించుమించుపూర్తయిందనీ, రెండో రైలు మార్గంలో త్వరలోనే రైలుబళ్ళు నడవగలవనీ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్.వి. రామస్వామి యీవాళ లోకసభలో శ్రీ మధుసూదనరావు అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు. ద్వారపూడి, సామర్లకోటలమధ్య 18.75 మైళ్ళ నిడివైన జంట రైలుమార్గం నిర్మాణం కూడా చురుకుగా సాగుతోందనీ, 1961 జూన్ నాటికి అవని పూర్తికాగలదని అనుకుంటున్నారనీ కూడా ఉపమంత్రి తన సమాధానంలో తెలియజేశారు.

పెడ్యూల్డు కులాల రైతులకు రైళ్ళలో రాయితీ ఛార్జీలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యేర్పాటుచేసే యాత్రలకు మూడవ తరగతి పెట్టెలుగల ప్రత్యేక రైలు బండిలో 40 మందికి తక్కువకాని జట్టులలో ప్రయాణంచేసే పెడ్యూల్డు జాతి రైతులకు ప్రభుత్వం రాయితీ ఛార్జీలు మంజూరుచేస్తోందని రైల్వేల ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ మరో ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు.

పెడ్యూల్డు కులాలూ, పెడ్యూల్డు జాతులకూ చెందిన అసలైన రైతులు యిలాంటి ప్రత్యేక రైళ్ళలో ప్రయాణము చేసేటప్పుడు కూర్చునేసౌకర్యం మాత్రమే కోరినపక్షంలో మెయిలు లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ళలో మూడవ తరగతి ఛార్జీలో నాల్గవ వంతునూ, రాత్రిపూట పడక యేర్పాటు కూడా కోరినప్పుడు మామూలు రైలుబళ్ళ మూడవతరగతి ఛార్జీలో సగాన్ని వసూలు చేస్తున్నారు.

ఈ రాయితీవల్ల రైల్వేల ఆదాయం పడిపోతుందనడానికి సూచన కనిపించనందున యీ రాయితీ ఫలితాన్ని లెక్కించడంజరగలేదని కూడా ఆయన చెప్పారు.

వరకట్న నిషేధ శాసనం

కఠినముగా అమలుజరపాలని ప్రభుత్వం వద్దకు రాయబారము

హైద్రాబాద్, ఆగస్టు 19

స్నేహలతా వరకట్న నిషేధసంఘ రాష్ట్ర కార్యవర్గం వరకట్న నిషేధ శాసనం కఠినముగా అమలుజరిపే విషయమై తగు చర్య తీసుకొనుటకుగాను గవర్నరు, ముఖ్యమంత్రి, సాంఘికసంక్షేమ మంత్రిణులనుకలిసివెళ్ళి మెమొరాండం సమర్పించుటకు రాయబార వర్గం పంపాలని తీర్మానించింది.

డిసెంబరునెలలో ద్వితీయవరకట్న నిషేధ మహాసభలు రాజధాని నగరములో జరుపాలని తీర్మానించబడింది. సంఘమునకు తగిన సాహిత్యమును ఏర్పాటుచేయుటకుగాను శ్రీ మాదల వీరభద్రరావు, శ్రీ కె. వి. యస్. సూర్యనారాయణరాజు, శ్రీ డి. కె వెంకట రెడ్డి గార్లతో ఒక ఉపసంఘమును నియమించిరి.

సంఘ ఉపాధ్యక్షురాలు సుప్రసిద్ధ చిత్రకారిణి అయిన శ్రీమతి జమ్మాలమడక అన్నపూర్ణమ్మ ఇటీవల కాలం చేసినందున వారిఆత్మశాంతిని కోరుతూ సంతాప తీర్మానము చేసిరి.

జంట నగరాల కమిటి అధ్యక్షులుగా శ్రీ ఎ. సాంబశివరావు కార్యదర్శిగా శ్రీ పి. సత్యనారాయణ ఎన్నికైనారు.

స్థానిక స్నేహలతా వరకట్ననిషేధ సంఘం నీతాఫలమండి ఆర్యసమాజం హాలులో ఈ మధ్య ప్రచారసభ ఏర్పాటు చేశారు. శ్రీ గోపరాజు లవణం ఉపన్యసిస్తూ రాజకీయంగా స్వాతంత్ర్యం లభించినప్పటికీ, ఆత్మస్వాతంత్ర్యం మనమింకా పొందలేకపోతున్నామనీ దీనికంతకూ మానవులలోని నైతిక బలహీనతే కారణమని కాబట్టి మరల ఒక విధమైన విప్లవాత్మకమైన చైతన్యం కలిగిన గాని సమాజం బాగుపడదని అన్నారు

తరువాత కేంద్రసంఘ కార్యదర్శి శ్రీ తలగడదీవి శ్రీ రామారావు మాట్లాడుతూ వరకట్నదురాచారము శేవలం శాసనాల వల్లనే అవుకుందని మరము ఊరుకోరాదని ఎవరికి వారు దీని వల్ల కలుగుతున్న అనర్థాలను గుర్తించి దీని నిర్మూలనకు ప్రతిజ్ఞలు బూనవలసి యున్నదని ఒకవేళ ఈ సంస్కరణాసంధి కాలములో కొన్ని యిబ్బందులు కలిగిననూ అవి వరకట్న దురాచారము తెచ్చిన అనర్థాలకంటే ఎక్కువ కావని అన్నారు. మరియు ఊరూరా ఈ ప్రచారసభలు జరుపవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదని ఈ మహాయజ్ఞంలో ప్రజల సహకారాన్ని అభ్యర్థించారు.

తరువాత శ్రీ సత్యనారాయణరాజు అధ్యక్షులుగా శ్రీ జి వెంకటనారాయణ, శ్రీ సి. ప్రభాకరరావు, శ్రీ డి. రాధాకృష్ణమూర్తితో సీతాఫలమండిలో ఒక శాఖ ఏర్పాటు గావింపబడినది

62వేలమంది కార్మికులకు 25లక్షలబోనస్

మద్రాసు, ఆగస్టు 19

మద్రాస్ రాష్ట్రానికిచెందిన 62 వేల మంది టీ-కాఫీ తోటల కార్మికులు యీవేళ లేబర్ కమీషనర్ సమక్షంలో మేనేజమెంట్‌తో కుదుర్చుకొన్న ఒప్పందంద్వారా 25 లక్షల రూపాయలు బోనసుగా పొందబోతున్నారు

1959 సంవత్సరంతోకూడా కలుపుకొని పరిష్కారమైన యీసమస్య ఫలితంగా లభించే మొత్తం ప్రతికార్మికునికి అక్టోబరులో వేతనంతోపాటు దొరుకుతుంది

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్ యీపరిష్కారానికై చాలా కృషిచేశారు.

అమెరికా పైలట్‌కు పదేళ్ల ఖైదుశిక్ష

తుదిక్షణంలో తనను పశ్చాత్తప్తుడుగా పరిగణించాలని కావించిన విజ్ఞప్తి ఫలితం

మాస్కో, ఆగస్టు 19

అమెరికా గూఢచారి యు-2 విమానంపైలట్ ఫ్రాన్సిస్‌గారీ పవర్స్‌కు రష్యా సైనిక న్యాయస్థానం యీవేళ 10సంవత్సరాలఖైదుశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది.

అయితే యీ శిక్ష మే 1 నుండి (విమానం కూల్చబడి పవర్స్ నిర్బంధితుడైనవాటినుండి) అమలు జరుగుతున్నట్లు పరిగణించబడాలని న్యాయమూర్తి అన్నాడు. అంటే యిప్పటికి పవర్స్ శిక్షనర మాసాల శిక్ష అనుభవించినట్లే లెక్క.

పవర్స్ తాను నేరంచేసినట్లు మొదటిరోజునే ఒప్పుకున్నాడు. నేడు విచారణ మూడోదినం సాగిన పిమ్మట తీర్పు ప్రకటించబడింది

మరణశిక్షకు బదులు 15 సంవత్సరాల ఖైదు శిక్షను ప్రాసిక్యూషన్ వారు కోరారు. అయితే ఆఖరుకు న్యాయస్థానం వారికి తీర్పు ఇవ్వబోతారన్న పరిస్థితిలో మూడునిముషాల సేపు పవర్స్ ప్రసంగించి యెంతో పశ్చాత్తాపం తాను కావించిన పనికి ఎంతో విచారం అనుభవిస్తున్నవ్యక్తిగా తనను పరిగణించాల్సిందిగా అభ్యర్థించాడు దానిపై శిక్ష 10 సంవత్సరాలకు విధించబడింది. దీనిపై అపీలు చేసుకొనే వీలులేదు.

తీర్పు ప్రకటించబడగానే కోర్టు హాలంతా రెండు నిమిషాల పాటు హర్షధ్వనులతో ప్రతిధ్వనించిపోయింది.

మొదటి మూడేళ్ళు యీ శిక్షను పవర్స్ ఖైదులో అనుభవించాల్సి ఉంటుంది.

మూడేళ్ళు జైలులో ఉన్న తరువాత బహుశా పవర్స్‌ను ఒక నిర్ణీత ప్రదేశములో ఉంచవచ్చు ననుకుంటున్నారు ఆప్రదేశంలో పవర్స్ స్వేచ్ఛగానే తిరుగవచ్చుగాని, ఆ ప్రదేశాన్ని విడిచిపోయే వీలుండదు ఇలాంటి శిక్షలు పడ్డవారు కొన్ని నెలలపాటు అప్పుడప్పుడు భార్యా పిల్లలతో కలిసి జీవించే ఏర్పాట్లు కూడా ఉంటాయట. అయితే పవర్స్ వ్యవహారంలోకూడా ఉండగలదో తెలియరాలేదు.

ఈ శిక్ష పవర్స్ కుటుంబాన్ని అంతగా దుఃఖపరచలేదనీ; శిక్ష చెప్పబడిన అనంతరం భార్యా తలిదండ్రులు పవర్స్‌ను విడిగా కలిశారనీ తెలిసింది.

ఐక్ విచార ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 19: పవర్స్‌కు విధించబడిన తీవ్ర శిక్ష పట్ల అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తన విచారాన్ని ప్రకటించి గూఢచారి విమానోదంతం ఆసరాగా రష్యా చేస్తున్న ప్రచారాన్ని నిరసించాడు. పవర్స్‌తో ఇంటర్వ్యూకై ఒకఅమెరికా అధికార ప్రతినిధికి రష్యాఅనుమతిపొందడానికి, శిక్ష తగ్గింపునకు అమెరికా ప్రయత్నించగలదని తెలుస్తున్నది.

ఇండియా,చైనాఅధికార బృందాలచర్చలు మొదలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

ఇండియా - చైనా సరిహద్దువివాదాన్ని గురించిన ఉభయ దేశాల అధికారుల బృందాలు తమ రెండోస్థాయి చర్చల్ని నేడు హైద్రాబాద్ భవనములో సాయంత్రం 3 గంటలకు ప్రారంభించాయి. వీరు వారానికి మూడుసార్లు సమావేశమౌతారు.

ఉభయ బృందాలు తమ ప్రభుత్వాలకు సెప్టెంబరాఖరులోగా నివేదికలు అందజేయాలి.

ఈ బృందాల ప్రథమస్థాయిచర్చలు పెకింగ్‌లో ఆరు వారాల పాటు జరిగి జులై 25 న ముగిశాయి. చైనా బృందం మొన్న యీ చర్చలకై ఢిల్లీ చేరుకున్న విషయం పాఠకులెరిగినదే

కాంగో నాల్గు డిమాండ్లు

హామర్షెల్డును విమర్శిస్తూ లుముంబా ప్రకటన

లియొపాల్డువిల్లి, ఆగస్టు 19

ప్రపంచాభిప్రాయం కాంగో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రూపొందేందుకు ప్రయత్నపూర్వకంగా హామర్షెల్డ్ నిన్నటి విమానాశ్రయ సంఘటనను అతిశయోక్తులతోనింపి చెల్లదించినట్లు కాంగోప్రధాని లుముంబా నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నాడు.

ఐక్యరాజ్యసమితి సహాయం లేకుండానే కాంగో స్వయంగా చర్య తీసుకోగలదని నేటి గోష్ఠిలో లుముంబా రెండుసార్లు అన్నాడు. అయినాతను సుహృద్భావ విశ్వాసాలను ప్రకటించడానికే చేచిఉన్నట్లుకూడా అన్నాడు.

కాంగో ప్రభుత్వపు నాల్గు డిమాండ్లను నేడు లుముంబా చెల్లదించాడు. అవి: (1) ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి వ్యక్తిగత చర్యకు నిరసన; (2) ఇటీవలిసంఘటనలకు మూలకారణమయి శ్వేత పటాలాల తక్షణ ఉపసంహరణ; (3) కాంగోకు తక్షణ సైనిక అతుల బృందాన్ని పంపడం; (4) పరిపరంచ శాంతి పరిపోషణకు సమితితో విశ్వాస పాత్రంగానే వ్యవహరించాలన్న తమ ప్రభుత్వ అభిప్రాయ ప్రకటీకరణ.

ఆదివారంరాత్రిభద్రతా సంఘ సమావేశము

న్యూయార్క్, ఆగస్టు 19

కాంగోసమస్యను చర్చించేందుకు భద్రతాసంఘము ఆదివారంనాడు భారతకాలమానం ప్రకారం రాత్రి 12-30లకు సమావేశమౌతుందని నేడు ప్రకటించారు.

(తొలివార్తలు చివరిపేజీలో-సం)

ప్రేలుడు ప్రమాదంలో 17 గురి మృతి

జెలోహోరిజాంబె, ఆగస్టు 19

మినాస్ గిర్యాస్ రాష్ట్రములో సాంటోనియోలో ఫర్నెస్ బాయిలర్ ప్రేలడంవల్ల 17 గురు చనిపోయారు. దాదాపు పదిమందికి తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ ప్రేలుడు అతి తీవ్రంగాజరిగి చనిపోయినవారి మృతకళేబరాలు 20 మీటర్ల దూరం ఎగిరిపడ్డాయి.

నిరాయుధీకరణ చర్చలు

ప్రాక్ పశ్చిమ రాజ్యాలు కొనసాగించాలన్న ఇండియా తీర్మాన ఆమోదం

న్యూయార్క్, ఆగస్టు 19

ఆయుధోత్పత్తిపోటీని తగ్గించుటకై ప్రాక్ పశ్చిమరాజ్యాలు సంప్రదింపులు కొనసాగించాలని సమితి నిరాయుధీకరణ కమిషన్ ఏకగ్రీవంగా కోరినది.

తొలుత కమిషన్ సమావేశములో భారత ప్రతినిధి సి. ఎస్. ఝా ప్రసంగిస్తూ ఈకమిషన్‌లో అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధానికి అనుకూలముగా ప్రయోజనాల సాధించడానికి ప్రయత్నించడం క్షేమకారి కాదన్నారు. నిరాయుధీకరణ సంప్రదింపులు కొనసాగాలన్న తీర్మానాన్ని ఇండియా మరో ఐదు దేశాలుప్రతిపాదించాయి.

శ్రీ ఎల్. ఎస్. మిశ్రా కేంద్ర ఉపమంత్రిగా నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు,19

ప్రస్తుతం కార్మిక,ఉద్యోగ కల్పన, ప్లానింగు సుంతిక్రి పార్లమెంటరీ కార్యదర్శిగా పనిచేస్తున్న పార్లమెంటు సభ్యుడు శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రాను, పరిశ్రమల మంత్రి పదవికై, రాష్ట్రపతి డెప్యూటీ మంత్రిగా నియమించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ విభేదాలు:---

శ్రీకామరాజ్ వద్దకు 12 మంది రాయబారం

"యూనిటీఫ్రంట్" అంటూ ఏర్పాటుచేసి వ్యతిరేకవర్గ-వారి ప్రయత్నాలు

హైద్రాబాద్, ఆగస్టు 19

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ ఈ నెల 22 వ తేదీన ఇచ్చటికి రానున్న సందర్భములో ప్రదేశ్ ఎన్నికల కమిటీ విషయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డితో చేసిన ఉత్తర ప్రత్యుత్తరాలపట్ల తమ నిరసనను తెలుపుటకు 12 గురు నాయకులుగల ఎ.పి.సి.సి. వర్గమొకటి ఆయనతో కలువనున్నది.

ఎన్నికల కమిటీ విషయంలో వచ్చిన తగాయిదాను పరిష్కరించుటకు శ్రీ నాడార్‌ను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నియమించినది.

గతరాత్రి జరిగిన ఏ.పి.సి.సి. కార్యవర్గ అత్యవసర సమావేశంలో ఈ వర్గంవారు ఏ.పి.సి.సి. అధ్యక్షులు కాంగ్రెస్ అధ్యక్షునితో చేసిన ఉత్తర ప్రత్యుత్తరాలపట్ల తమ నిరసనను తెలిపారు.

21జిల్లాలకు చెందిన 100 మంది కాంగ్రెసువారంతా నేటి ఉదయం సమావేశమై ఈరాయబారవర్గాన్ని యేర్పరచారని తెలుస్తున్నది. ఈవర్గం పేరు "యూనిటీఫ్రంట్" అని, దీని ఉద్దేశం కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యాన్ని, రాష్ట్రంలో రాజకీయస్థిరత్వాన్ని స్థాపించటమేనని ఒకప్రతినిధి తెలిపారు. శ్రీ నాడార్ కేవలం ఎన్నికలకమిటీ విషయంలోనే ఇచ్చటికి వస్తున్నప్పటికీ యూనిటీఫ్రంట్ వారు తమకున్న విభేదకారణాలను వాటిపరిష్కారానికై ఆయనతో తెలుపగలరట.

గతరాత్రిజరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంగురించి ఆప్రతినిధి ప్రస్తావిస్తూ, తగువిధంగా ప్రతిపాదింపకు 8.5 గంటలవరకు చర్చింపబడినతర్వాత ఏ.పి.సి.సి అధ్యక్షుడు కాంగ

రష్యాలో త్రాగి తందనాలాడితే....

నిర్బంధంగా రోడ్లు ఊడ్పిస్తారట

హైద్రాబాద్, ఆగస్టు 19

త్రాగి తందనాలాడేవారిని సోవియట్ రష్యాలో అతను ఉన్నతాధికారి ఐనా లేక సామాన్యపౌరుడైనా సరే ఆ రాత్రి వీధులూడవడానికి పెడతారని ఈ మధ్య సోవియట్ యూనియన్‌ను పర్యటించివచ్చిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెలిపారు.

రష్యన్‌లు కష్టించి పనిచేసే స్వభావము కలవారని స్త్రీలు, పురుషులు సమంగా పనిచేసి సమాన వేతనాల పొందుతారని వీరు సూచించారు.

.....

కంట్రోల్ ధరకు ఉక్కు సరఫరా

తమ ఫ్యాక్టరీకి చేయాలని యుటిలిటీ కార్మికసంఘఅభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 19

శాశ్వతిక కార్మికులను మ్యానేజ్‌మెంట్ వారు తొలగించే ప్రతిపాదనను యుటిలిటీ కార్మికసంఘ సర్వ సభ్య సమావేశం పరిశీలించినది. గతమూడేండ్లలో 323 టన్నులఉక్కునుకంట్రోలు ధరకు పొందుటకు పర్మిట్ పొందినా ఈధరకు కేవలం 23టన్నులుమాత్రమే పొందారని కార్మిక సంఘ ప్రతినిధి ద్వారా తెలుస్తున్నది. ఫ్యాక్టరీకి ప్రతి నెల 24 టన్నుల ఉక్కు కావలసి ఉండుటచేత వారుబజారులోకంట్రోల్ కు రెట్టింపు ధరకు కొనుచున్నారు.

ఈఫ్యాక్టరీ సనత్‌నగర్ కు మార్చిన ఈ 11 మాసాలలోను వారికి ఒక్కటన్నుకూడ కంట్రోలు ధరకు చిక్కలేదు. ఇందుమూలముగా కంపెనికి యేటా రు. 5 నుండి 7 వేల వరకు నష్టం వస్తున్నది. ప్రస్తుతం ఈఫ్యాక్టరీలో 75 మంది కార్మికులు పనిచేయుచున్నారు, ఈనష్టం దృష్ట్యా అందులో మండి 35 మంది శాశ్వతిక కార్మికులను తొలగించుటకు మానేజ్‌మెంటు వారు నిశ్చయించారు.

మంత్రులవద్దకు రాయబారం వెళ్లుటకు శ్రీ. కె. ఎల్. మహేంద్రను, శ్రీ సలాంషాహిదీని సమావేశంఎన్నుకొన్నది. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వానికి నివేదించవలసినదిగా యూనియన్ డా॥ రాజబహద్దుర్ గౌడ్‌ను కోరినది. ఈరాయబారవర్గం లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్‌ను కలువగలదు.

ఫ్యాక్టరీకి ఉక్కును కంట్రోలుధరకు సరఫరా చేయాలనీ, యుటిలిటీ ఫర్నిచర్‌ను కొనాలనీ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ యూనియన్ ఒక తీర్మానాన్ని ఆమోదించినది.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మద్రాసు వెళ్లి పరిశీలించిన తరువాత విద్యాశాఖ కార్యదర్శి నివేదిక

హైద్రాబాద్, ఆగస్టు 19

మద్రాసు రాష్ట్రంలో ప్రతి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించు బాధ్యతను ఒక ప్రత్యేక సంఘానికి ఒప్పగించారు. ఈ కార్యక్రమాన్నంతా ఒక కరెస్పాండెంట్ పర్యవేక్షించగలడు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రజలకు వివరంగా తెలిపి వారి సహకారాన్ని పొందుటకు "పాఠశాల అభివృద్ధి దినసములు" యేర్పాటు చేయబడును. విరాళ సేకరణ ఉద్యమము కూడ నడుపబడును.

సేలం జిల్లాలో ఈ మధ్యాహ్న భోజన పథక నిర్వహణ కార్యక్రమాన్ని పరిశీలించుటకు ఈ మధ్యనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ జె.పి.ఎల్.గ్విన్ నిర్బంధవిద్య ప్రత్యేక అధికారి శ్రీ ఎన్. వేణుగోపాల్ నాయుడు వెళ్ళి 4 మధ్యాహ్నభోజన కేంద్రాలను సందర్శించారు.

మధ్యాహ్న భోజనానికి అవసరమైన పాత్రలు, ఆహార ధాన్యాలు, నీరు నిలువ చేసేపాత్రలు, ప్లేట్లు మొదలగునవి ప్రజలేవిరాళంగా యిచ్చారని వారు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలిపారు. బాలుర పాఠశాలలలో బాలికలుగూడ తగిన సంఖ్యలో ఉన్న యెడల వారికి పాఠశాలలో వంటవండుటకు ప్రత్యేకంగా ఒక స్త్రీని యేర్పాటు చేశారన్నారు. విద్యార్థుల సెలెక్షన్‌ను మొదటకమిటీ చేసిన తర్వాత దాన్ని ఆమోదానికై డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌కు పంపెదరు. ప్రతి మూడు నెలలకు అడ్వాన్సుల రూపంలో డబ్బుచెల్లించబడును. ప్రతి పిల్లవానికి ప్రతి భోజనానికి 6నయాపైసలచొప్పున మూడు మాసాల తదుపరి లెక్కచేయబడును. ప్రతి స్కూలులో ఇట్టి వసతి సాధారణముగా 5 నుండి 10 శాతం పిల్లలకు కల్పించబడుచున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం పంచాయత్ సమితులకు ఒప్పగించబడినది.

శార్వరి సం॥ శ్రావణ బ॥ త్రయోదశి
ప 11-11పుష్యమి రా 12-43
ఉ వ 6-56 మొ; 8-43 వరకు
(శాలివాహన శకము: 29-5-1882)
1960 ఆగస్టు 20 శనివారము

"అరి మిగులఁ గొనుట
గ్రీపులఁ బొరిమాలం
బి ది కి న ట్ల భూవర
కదుపుఁ వెరపునఁ బెని
చిన యట్లగు నరపతి
ప్రజ చేత న ప్ప న ము
దగఁ గొనినన్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 20
శ ని వా ర ము

క్షయరోగ నివారణ

మన దేశములో ప్రతి సంవత్సరము అనేకుల ప్రాణాలను బలిగొనుచున్న ఘోర వ్యాధి క్షయరోగము. ప్రజలకు ఆహార పానీయాలు సక్రమముగా దొరకకపోవుట వలనను, వసతి, విశ్రాంతి సదుపాయాలు తగినంతగా లేనందువలనను యీ రోగము వ్యాపించుట జరుగుచున్నది.నిజానికి లక్షల సంఖ్యలో ప్రజలు యీ వ్యాధికి గురియగుచున్నారు. అందుచేత యీ విషయమై తగు శ్రద్ధ తీసికొనవలసియుండును. మూడవ పంచవర్ష ప్రణాళికలో వివిధమైన పద్ధులకు కేటాయింపులు జరుగుచున్నవి. ఇందులో ఆరోగ్యమునకు మూడు నూర్ల కోట్ల రూపాయలను కేటాయించుట జరిగినది. ఈ మొత్తము మన అవసరాలకు తగినంతగాలేదనియు,దీనిని ఐదు నూర్ల కోట్ల రూపాయలవరకైనను పెంచుట ఆవశ్యకమనియు విజ్ఞులు మరియు బాధ్యతగల వ్యక్తులు అభిప్రాయపడుచున్నారు. ప్రణాళికా సంఘముయొక్క సాధక బాధకాలను మనము గుర్తించవలసియుండును. మొత్తముమీద ప్రజారోగ్యమునకు కేటాయింపును పెంచివలసిన సమస్యను ప్రణాళికా సంఘము సానుభూతితో పరిశీలించగలదని ఆశించుచున్నాము.

క్షయరోగ నివారణ సమస్యను గూర్చి కొన్ని రోజుల క్రింద హైదరాబాదులో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ గారు క్షయ రోగమునుండి విముక్తిపొందినవారి విశ్రాంతి కొరకు ఉద్దేశింపబడిన భవనాలకు శంకుస్థాపన గావించు సందర్భమున చేసిన ప్రసంగము గమనించదగియున్నది. ఈ ప్రసంగములో క్షయ రోగమును జాతీయ సమస్యగా పరిగణించి దానిని నివారించుటకు ప్రయత్నము చేయవలసియుండునని శ్రీ కర్మార్కర్ గారు ఉద్ఘాటించినారు. ఇందుకొరకు వారొక సూచనను గూడ గావించినారు. దేశములోని ప్రతి వైద్యుడును (ప్రభుత్వోద్యోగియైనను, కాకపోయినను) నిర్బంధముగా పదిమంది క్షయరోగులకు చికిత్సచేయు బాధ్యతను తీసికొనవలసియుండునని చెప్పినారు. మన దేశములో క్షయ రోగ చికిత్సకు గడచిన పది సంవత్సరాలలో కొన్ని సౌకర్యాలు కల్పించబడినమాట వాస్తవమే. క్రొత్త చికిత్సా కేంద్రాలు నెలకొల్పబడినవి; పూర్వపు చికిత్సా కేంద్రాలలో పడకల సంఖ్య హెచ్చింపబడినది. కాని మన అవసరాల దృష్ట్యా యీ పెరుగుదల యెంత మాత్రము సరిపోవుటలేదను సత్యము అందరికి తెలిసియేయున్నది. క్షయ రోగ చికిత్సా కేంద్రాలలో ప్రవేశము కొరకు అసంఖ్యాకులైన రోగులు నెలల తరబడి వేచియుండుట జరుగుచున్న సత్యము అందరికి తెలిసియేయున్నది. కావున వైద్యులు యీ విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసికొని, ప్రతి వారును నిర్బంధముగా పది మంది రోగులకు చికిత్స చేయవలెనను సూచన మిక్కిలి ప్రయోజనకరమైనది.

దేశములో ప్రతి సంవత్సరము వివిధ రోగాలకు బలియై మరణించువారి సంఖ్యను పరిశీలించినచో క్షయ వ్యాధి పీడితులు యిందులో యెక్కువమంది యని తెలియుచున్నది. మలేరియా రోగముచే మరణించువారి సంఖ్య అందరికన్న యెక్కువగానున్నది. మలేరియా మరణాల తరువాత స్థానము క్షయ రోగ మరణాలదిగా నున్నట్లు అభిజ్ఞులు తెలుపుచున్నారు. క్షయ రోగము యొక్క ప్రభావము భావి తరముల ఆరోగ్యముమీదగూడ పడుచున్నది. మలేరియా నివారణకొరకు జరుగుచున్న కృషితో పాటు క్షయరోగ నివారణ కృషికిగూడ ప్రత్యేక ప్రాధాన్యము నీయవలసియుండును. క్షయ రోగమునకు చికిత్స అత్యంత వ్యయప్రయాసలతో కూడుకొనిన సమస్య. అందుచేత అనేకులు స్వయముగా చికిత్స జేయించుకొనలేని స్థితిలో నుండుట జరుగుచున్నది; చాల మందికి సకాలములో చికిత్స అవకాశాలు లభించుటలేదు. ఈ సమస్యల నన్నింటిని జాగ్రత్తగా పరిశీలించి తగు యేర్పాటులను గావించవలసియుండును. క్షయ, కుష్ఠు, మలేరియా, ప్లేగు మొదలైన వ్యాధులను పూర్తిగా నిర్మూలించుట మన ప్రణాళిక లక్ష్యములలో ప్రధానమైనదిగా నుండవలెను.

క్షయరోగ నివారణతోపాటు నిరోధమునకు ప్రత్యేక ప్రాధాన్యము నీయవలసియుండును. ఇంతవరకు మనకు కలిగిన అనుభవము ప్రకారము యీ రోగమును నిరోధించుట అసాధ్యమైన పని గాదు. దృఢ దీక్షతో యీ పనిని సక్రమముగా నిర్వహించవలసి యుండును. ఇందుకొరకు నిర్ణీతమైన పథకాల ప్రకారము పురోగమించవలసియుండును. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కర్మార్కర్ యీ విషయమై తెలిపిన అభిప్రాయాలు హర్షించదగియున్నవి. తగినంత డబ్బు లేకపోవుట, ఈ సుశిక్షితులైన వైద్యులు దొరకకపోవుటఅను రెండుముఖ్య సమస్యలనుగూర్చికూడ యీ సందర్భమున కేంద్ర ఆరోగ్య మంత్రి గారు ప్రస్తావించియున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలతోడ్పాటు ముఖ్యముగా ప్రైవేటు వైద్యులతోపాటు ప్రభుత్వమునకు సంపూర్ణముగా లభించవలసియుండును. ఇందుకొరకు కృషి జేయు ప్రైవేటు వైద్యులకు ఉచితముగా ఔషధాలను ప్రభుత్వము ఈయ గలదని ఆరోగ్య మంత్రిగారు చేసిన ఉద్ఘాటన మిక్కిలి ప్రశంసనీయము.

ఒరిస్సాలో వరదలవల్ల పంటలకు నష్టం

పది లక్షల మంది బాధితుల సహాయానికి చర్యలు

భువనేశ్వర్, ఆగస్టు 19

బ్రహ్మణి, వైతరణి, మహానంది నదుల పొంగులవల్ల ఏర్పడ్డ వరదలతో కటక్ బాలాసోర్ జిల్లాలలో పది లక్షల మందికి నష్టం కలిగి ఇబ్బందులు పాలయినారని ఒక ఇంటర్వ్యూలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ తెలిపారు.

ఈ జిల్లాలలో పంటలకు గూడా చాలా నష్టం కలిగినది. పూరీజిల్లాలోని సాదర్ సబ్ డివిజన్‌లో కొన్ని ప్రదేశాలందు వరదలవల్ల నష్టం కలిగినది. వరదనీరు క్రమముగా ఇప్పుడు తగ్గుతున్నదని రాష్ట్రరెవెన్యూమంత్రి సత్యప్రియ మహంతే అధ్యక్షతన ఒక సహాయక కమిటీ ఏర్పరచబడినదని శ్రీ మెహతా తెలిపారు.

.....

హనుమంతరావు కమిటీ నివేదిక

తమకుగూడ వర్తింపజేయాలని డ్రెయినేజ్ కార్మికసంఘతీర్మానం

హైద్రాబాద్, ఆగస్టు 19

యూనియన్ కార్యక్రమాలతో సంబంధం ఏర్పరచుకొన్న 14 కార్మికులపట్ల మేనేజిమెంటువారు పక్షికార భావంతో వ్యవహరించుటపట్ల తమ నిరసనను తెలుపుతూ డ్రెయినేజ్ ఉద్యోగుల సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించినది. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. వీరస్వామి కథనం ప్రకారం ఈ 14 కార్మికులు సస్పెండ్ చేయబడ్డారనీ, మరో ముగ్గురు కార్మికులు క్రింది పదవికి పంపబడినారని తెలుస్తున్నది.

డ్రెయినేజ్ కార్మికులకు హనుమంతరావు కమిటీ నివేదికను అమలు పరచాలని కోరుతూకూడ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ నెల 6వ తేదీన డ్రెయినేజ్ కార్మికసంఘ సర్వసభ్య సమావేశం శ్రీ అమ్‌లోక్ రాం అధ్యక్షతన జరిగినప్పుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర అధ్యక్షుడుగాను, శ్రీ ఎ. ఎన్. వీరస్వామి కార్యదర్శిగాను పనిచేయుటకు నిశ్చయింపబడినది.

వచ్చే నెలలో వార్షిక సర్వసభ్య సమావేశాలు జరుపుటకు నిశ్చయింపబడినది.

నెల్లూరు జిల్లాలో ఘర్షణలు

అరడజను మందికి గాయాలు

హైద్రాబాద్, ఆగస్టు 19

ఆగస్టు 15వ తేదీన రెండు పక్షాల వారు నెల్లూరు జిల్లాలోని వింజమూరు, నడిమూరు, యర్రబాలిపాలెం గ్రామాలలో కొట్లాడుకున్నందువల్ల ఇంకా ఉద్రిక్తత నడలలేదు.

పంచాయత్‌బోర్డు అధ్యక్షులు చలమారెడ్డి మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి పక్షాలవారు పరస్పరం కొట్లాడుకొనడంతో పలువురికి గాయాలు తగిలినవి. ఈ పోట్లాటలో కర్రలు, రాళ్ళు, బల్లెములు స్వేచ్ఛగా వాడుకోబడినవి.

వింజమూరులో పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటినుండి ఈఇద్దరునాయకులమధ్య విభేదాలు పెరిగి తరచు ఘర్షణలు జరుగుతున్నవి.

ఆగస్టు 15వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు చెలమారెడ్డి బావమరది రెవునూరి నర్సారెడ్డిని దారికాచి కృష్ణారెడ్డి గ్రూపుకు చెందిన చెల్లయ్య మరో ఆరుగురు ఎర్రబల్లిపాలెంలో కొట్టారు. దీని తర్వాత ఉద్రిక్తత పెరిగి ఒక గ్రూపువారు రెండవ గ్రూపు వారిపై దాడిచేయడం ప్రారంభమైనది. ఈ ఘర్షణలో కనీసం అరడజను మందికి గాయాలు తగిలినవి. పోలీసులువచ్చి, పరిస్థితుల అదుపులోకి తెచ్చారు. ఐతే ఈ సందర్భంగా ఎవరూ అరెస్టు చేయబడలేదు.

కేంద్ర డిప్యూటీ ఆహార మంత్రి కెనడా పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కేంద్ర డిప్యూటీ ఆహార మంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ వచ్చేవారంనుండి మూడువారాలపాటు కెనడాలోపర్యటింపనున్నారు. ఆయనవెంట ఆహార శాఖ సీనియర్ ఉద్యోగులు శ్రీయుతులు బి.పి. భగాటి, బి.ఎన్.సహానేలు కూడావెళ్ళి కెనడాలో ధాన్యం నిలవ చేయడం, పంపిణీ చేయడం మున్నగు విధానాల్ని పరిశీలిస్తారు.

వీరు వచ్చేముందు వాషింగ్టన్, లన్డన్ కూడా వెళ్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ చట్టం వ్యవహారాలు

జులై నెల సమీక్ష

హైద్రాబాద్, ఆగస్టు 19

1960 జులై నెలలో మొత్తం రూ. 5,20,000 అనుమతించిన మూలధనంగల రెండు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు నమోదు అయినాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెబెటాల్సు లిమిటెడ్ అనే పబ్లిక్ కంపెనీని రద్దుచేయవలసిందిగా ఉత్తర్వు చేసింది. ఒక ప్రైవేటు కంపెనీ స్వచ్ఛందంగా లిక్విడేటు అయింది. ఓరియంటల్ ట్రేడింగు కార్పొరేషను లిమిటెడ్ అనే ఒక పబ్లిక్ కంపెనీ, ఒక ప్రైవేటు కంపెనీ సమీక్షా కాలంలో రద్దు అయ్యాయి. ఒక ప్రైవేటు కంపెనీని, పనిచేయడం విరమించనందున రిజిస్టరు నుంచి కొట్టివేయడం జరిగింది. సైంటిఫిక్ ఇంజనీరింగు హౌస్ లిమిటెడ్ అనే పబ్లిక్ కంపెనీ, సైంటిఫిక్ ఇంజనీరింగు హౌస్ ప్రైవేటు లిమిటెడ్ అనే ప్రైవేటు కంపెనీగా మారిపోయింది. ఒక విదేశీ కంపెనీ రాష్ట్రంలోని తన వ్యాపార కార్యాలయాన్ని మూసివేసింది.

వార్షిక సర్వసభ్య సమావేశాన్ని జరిపి, ఆయవ్యయప్రకటనాన్ని సమర్పించనందుకు ఒక పబ్లిక్ కంపెనీపైన దాని డైరెక్టర్లపైన జులైలో రెండు ఫిర్యాదులు దాఖలైనాయి. వార్షిక సర్వసభ్య సమావేశం జరిపి, ఆయవ్యయ ప్రకటనాలు సమర్పించనందుకు, ఒక పబ్లిక్ కంపెనీకి, దాని డైరెక్టర్లకు జరిమానాలు వేశారు జరిమానా మొత్తం రూ. 140

.....

టిబెటు కాందిశీకుల పునరావాస చర్యలు

లోకసభలో డిప్యూటీ మంత్రిణి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

టిబెట్ కాందిశీకులపునరావాసానికి మంచి పద్ధతి కీడులుగాని వ్యవసాయ భూములుగాని ఇప్పుడు చాల్చిందిగా దలైలామా కోరారనీ అయితే ఇప్పటికి దృష్టిలోకి వచ్చిన భూమిలో 600 మంది కాందిశీకులకే వీలుంటుందని దేశంలో 20 వేలమంది టిబెటుకాందిశీకులున్నారనీ లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.

వచ్చేవారు నిజమైన శరణార్థులో కాదో పడపోత పోయబడుతున్నదనీ వారిని సిక్కిం, నేఫా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్. లడక్‌లలో నివసింపజేయ దలుస్తున్నారనీ కూడా ఆమె చెప్పారు.

టిబెట్ కాందిశీకులలో 11250 మందిని రోడ్ నిర్మాణంలోను,4వందల మందిని అటవీ కార్యక్రమాలలోను, వెయ్యిమందిని చేతిపనుల కేంద్రాలలోను నియమించారనీ మరో 550 మంది మాత్రం శిబిరాలలోఉంటున్నారనీ ఆమె మరో ప్రశ్నకు జవాబుగా వివరించారు.

నిరాయుధీకరణను గూర్చి ఆరురాజ్యాల తీర్మానం

ఇండియా ప్రతినిధిచే ప్రతిపాదన

న్యూయార్క్, ఆగస్టు 19

సంపూర్ణంగా సాధారణ నిరాయుధీకరణను సాధించడానికై అనవరతం ప్రయత్నిస్తూనే ఉండాలంటూ భారత దేశం మరిఅయిదు రాజ్యాలూ కలిసి ఒక తీర్మానాన్ని నిరాయుధీకరణ సంఘ సమావేశంలో ప్రతిపాదించాయి. ఎట్టి చర్యలు తీసుకోవాలో స్పష్టపరుపబడలేదు గాని నిరాయుధీకరణ సమస్యపై యీ మారు జనరల్ అసెంబ్లీ శ్రద్ధబూనాలని తీర్మానంలో ఉంది.

ఈ తీర్మానాన్ని ఇండియా, ఐక్య అరబ్ రిపబ్లిక్, స్వీడన్, యుగోస్లావియా, మెక్సికో, ఈక్వెడార్ లు ప్రతిపాదించాయి. అన్ని రాజ్యాల తరపునా భారత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

జెనీవా చర్చల పైఫలితానికి యీ తీర్మానంలో విచారం వ్యక్తపరుపబడింది.

కెనడా మాత్రం యీ సమస్యను జెనీవా చర్చలకే వదలాలని భావిస్తున్నది.

మింట్ కాంపౌండులోని ప్రభుత్వ సెంట్రల్ కళాశాలలో సర్వేయర్లు డ్రాట్స్‌మన్ కోర్సులచదివే విద్యార్థులు ఈ నెల 22 నుండి సమ్మెచేయుటకు నిర్ణయించుకున్నారు.

అఖిల భారత యాదవ మహాసభలు

శ్రీకృష్ణ జయంతి మహోత్సవం

సికింద్రాబాద్, ఆగస్టు 19

శ్రీకృష్ణ జయంతి సందర్భమున సికింద్రాబాద్ బూరుగు మహాదేవ్ హాలునందు జయంతిఉత్సవములుమహావైభవోపేతంగాజరుపబడినవి. కుమారి డా॥ సరోజినీ రేగాని యాదవ్ గారు సభకు అధ్యక్షతవహించారు. అధ్యక్షులవారు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు పసుకిస్తు మొదలయిన గొప్పమహాత్ములు జాతిని ఉద్ధరించుటకే ఉద్భవించి యున్నారనియు, అట్టివారిని ఆదర్శముగా గ్రహించి మన యొక్క పురోగమనమునందు ఉన్నత స్థాయిని అలంకరించవలయు ననియు, శ్రీకృష్ణుని చిలిపిచేష్టలను గూర్చి చెప్పుకొను మాటలు అతిశయోక్తులనియు చెప్పినారు.

ప్రస్తుతము యాదవులయొక్క పరిస్థితులను, వారియొక్క ఆర్థికసాంఘిక పరిస్థితులను గూర్చి వివరించుచూ, వారు ఆవిధముగా వెనుకబడుటకుగల కారణమయిన పిల్లల విద్యాబోధనమును గూర్చి తగుశ్రద్ధ వహించవలెననియు, వారందరిని మరీమరీ హెచ్చరించారు. ఈ సంస్థ దినదినాభివృద్ధి పొందుటకు అందరూఈసంస్థకుదోహదమొసంగవలసినదిగా కోరారు.

తదుపరి డా॥ శ్రీ నివాసులు యాదవ్ గారు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని యొక్క రేపల్లెవాడ జీవితమును, వారు ఆబాల గోపాలముతోగడిపిన కాలక్షేపమును, వారికి వారిఎడలగల ప్రేమను తెల్పినారు.

అనంతరము శ్రీ ఎ. యాదగిరి యాదవ్ గారు మాట్లాడుతూ ఈజాతి పురోభివృద్ధికి ముఖ్యమైన కారణము విద్యాబోధనమనియు, ఈజాతి వారందరు ఈ విషయమును గ్రహించి వారి వారి పిల్లలను విద్యాంగములో పైకి తేవలసి యున్నదనియు, భారత దేశములో సుమారు 8 కోట్లమంది యాదవులు పల్లెపల్లెలోను గలరనియు వారందరు ఐకమత్యముతోను, సంఘీభావముతోను వారికి కావలసిన వసతులను అఖిలభారత యాదవ మహాసంఘము ద్వారా పొందగలరనియు, అన్నింటికి ముఖ్యమయిన అన్యోన్య ఆదర్శాభిప్రాయముముఖ్యమనియు చెప్పినారు

"సారథి" ఎడిటర్ గారయిన సాహిత్యరత్న శ్రీ దమన్ లాల్ యాదవ గారు మాట్లాడుచూ అఖిల భారత యాదవమహాసభల తరపున ఒక వార పత్రికనుస్థాపించి దానియందుయాదవ జాతి యొక్క పురోగమనాభివృద్ధి విషయములు, వాటికి ముఖ్యకారణమైన ఐకమత్యము, సంఘీభావము మొదలయిన కార్యక్రమములను ప్రచురించవలయునని తెలిపిరి.

తదుపరి శ్రీయుతులు డి. ఆగమయ్య గారు మాట్లాడుతూ ప్రతియాదవుడు తన పేరుచివరకు యాదవ అనే శబ్దాన్ని పెట్టవలెనని వేడుకొని రి. నరసింహము గారు, డి. ఆగమయ్య యాదవ్ గారు, అనంతరామ్‌యాదవ్ గారు. ప్రేమ్‌రాజ్‌యాదవ్ గారు, కె. యల్. యాదవ్ గారు,శాయిలూయాదవ్ గారు మొదలగువారు మాట్లాడిరి.

ఆఖిలభారత యాదవమహాసభలకు కన్వీనర్ గారయిన శ్రీ శంకర్ శాహీ యాదవ గారు మాట్లాడుచూ సభలయందు పాల్గొనినవారికి ముఖ్యంగా అధ్యక్షుల వారికీ, స్పీకర్ గారికి అభివందనములను తెలిపిరి.

ఇటీవల ఈ అఖిల భారత యాదవ మహాసభల తరఫున ఫుట్‌బాల్ జరుపబడి గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గారిచే బహుమతులు పంచబడినవి.

త్వరలో సోషల్ మరియు వైజ్ఞానిక కార్యక్రమములు జరుపబడును. వాటియందు యువకులు అందరూ పాల్గొని అవకాశమును పొందవలెనని కుమారి డా॥ సరోజా రేగానియాదవ్ గారు కోరారు.

బ్యాంకుల జాతీయీకరణ

పలాయ్ బ్యాంకులాంటి సంఘటనలనివారణకు మార్గమని కమ్యూనిస్టు ఎం.పి.లు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

పలాయి సెంట్రల్ బ్యాంకు రద్దువల్ల ఏర్పడిన పరిస్థితిని పురస్కరించుకొని ప్రధాని నెహ్రూకు పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యులు అందచేసిన మెమొరాండంలో అన్ని బ్యాంకులను జాతీయం చేయాలని కోరారు. శామీ ఈ ప్రతిపాదనను పార్లమెంటు దృష్టికి పలుమారులు తెచ్చామని ప్రభుత్వము బ్యాంకుల దివాలాను నిరోధించడానికి ఈ చర్యకు పూనుకోవడం అవసరమని ఈ మెమొరాండంలో కోరారు.

.....

ఉస్మాన్ షాహీ విరోబాదేవాలయంలో ఆగస్టు 16వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీ వాసుదేవ నాయక్ ఎం.ఎల్.ఏ. అధ్యక్షతన నవయువక్ నాయీ సభ జరిగినది. ఆసభలో మేయర్, డిప్యూటీమేయర్ అయిన శ్రీయుతులు వేదప్రకాశ్ రామరావుగోరెలకు సన్మానము జరిగినది.

సేద్యపు నీటి పారుదల, విద్యుత్ పథకాలు

లోకసభలో శ్రీ హాథీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

సేద్యపు నీటి పారుదల, విద్యుత్ పథకాలపై ఎక్కువ సొమ్ము వెచ్చిస్తూ వుండడంవల్ల, వాటినుంచి త్వరితంగా గరిష్ఠ లాభం పొందేందుకు వీలుగా ద్వితీయ, తృతీయ ప్రణాళికలలో ఆ పథకాలను రూపొందించడమయిందని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛాఖ ఉపమంత్రి శ్రీ జైసుక్‌లాల్ హాథీ లోక్‌సభలో శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం చెబుతూ తెలియజేశారు.

అందువల్ల ఇదివరకే పెట్టుబడులు పెట్టబడిన పథకాలను పూర్తిచేసేందుకు శ్రద్ధ వహించబడుతోందని కూడా ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో పూర్తికాక, తృతీయ ప్రణాళికా కాలంలో పూర్తి అయ్యే సేద్యపు నీటి పారుదల. విద్యుత్ పథకాలపై దాదాపు రు. 880 కోట్లు ఖర్చు అవుతుందని శ్రీ హాథీ తెలియజేశారు.

ఆ పథకాల జాబితాను ఆయన సభకు సమర్పించారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన పథకాలివి:-

సేద్యపు నీటి పారుదల పథకాలు:- నాగార్జునసాగర్,వంశధారాప్రాజెక్టు తుంగభద్ర) ఎగువకాలువ ప్రాజెక్టు, తుంగభద్ర దిగువ కాలువ ప్రాజెక్టు.

విద్యుత్ పథకాలు:- తుంగభద్ర-నెల్లూరు హైడ్రో థెర్మల్ పథకం, ఎగువ కృష్ణా ప్రథమదశ, తెలంగాణా హైడ్రోథెర్మల్ పథకం.

విదేశాలలో అణుశక్తి పరిశోధనా సౌకర్యాలు

భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యార్థి వేతన పథకాలక్రింద నలుగురు భారతీయ విద్యార్థులు విదేశాలలో ప్రస్తుతం అణుశాస్త్ర పరిశోధన చేస్తున్నారనీ, ప్రైవేటు విద్యార్థులను గురించిన భోగట్టా తమకు తెలియదనీ, యీ శాస్త్రంలో పరిశోధనలు జరిపేందుకు భారతీయ విద్యార్థులకు జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్, అమెరికా సౌకర్యాలు కల్పించాయనీ, కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రి డాక్టరు హుమాయూన్ కబీర్ లోక్ సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి

భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి పై కేంద్ర ప్రభుత్వానికి ఏమైనా అధికారం ఉందా? అని శ్రీ పి. సి. బారువా, లోక్ సభలో ప్రశ్నించగా కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి డాక్టరు హుమాయూన్ కబీర్, ఉందని జవాబిచ్చారు.

భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి స్వయంపాలిత సంస్థయే అయినా, దాని అధ్యక్ష ఉపాధ్యక్షులను భారత ప్రభుత్వమే నామినేట్ చేయాలని మండలి నిబంధనావళి నిర్దేశిస్తోందనీ, మండలిలోని భారత ప్రభుత్వ ప్రతినిధులలో మంత్రిత్వశాఖ ఆర్థిక సలహాదారు ఒకరినీ, యీయన ఆర్థిక సంఘంలోకూడా సభ్యత్వం వహిస్తున్నారనీ, మంత్రి చెప్పారు. బడ్జెటు ప్రతిపాదనలు, ఖర్చు ప్రతిపాదనలు అన్నీ ఆర్థిక సంఘం ముందుగా తయారు చేస్తుంది. అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు, ఆర్థిక సలహాదారు సభ్యులుగాగల పాలక సంస్థ వాటిని ఆమోదించవలసి ఉంటుంది. మండలి తన బడ్జెటు ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఏటా సమర్పిస్తుంది. ఆర్థిక మంత్రిత్వశాఖతో సంప్రతించి, జాగ్రత్తగా పరిశీలించినమీదట బడ్జెటు కేటాయింపు జరుగుతుంది. కంట్రోలరు ఆడిటరు జనరలు మండలి అకౌంట్లను తణిఖీ చేస్తారు.

గుజరాత్ శాసనసభ స్పీకర్

మాన్‌సింహజీ ఎన్నిక

అహ్మదాబాద్, ఆగస్టు 19

ఖేర్వాడా ఠాకూర్ సాహెబ్‌గా ప్రసిద్ధి వడసిన మాన్‌సింహజీ భాయి సాహెబ్ రాణా గుజరాత్ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైనారు.

తాత్కాలిక స్పీకర్ కల్యాణజీ మెహతా అధ్యక్షతన నేడు స్పీకర్ ఎన్నికకై గుజరాత్ శాసనసభ సమావేశమైనది.

మాన్‌సింహజీ వయస్సు 56 సంవత్సరాలు, బారెట్‌లా, మంచి క్రీడా నిపుణుడు, రైఫిల్ షూటింగ్‌లో పేరు బడసినవాడు.

ఖైదీ ఉరిత

మధురమైన రోజలకు—

శక్తి మిల్లులు, వివిధరకాలైన పాలిస్టర్లు, టఫెటాలు, క్రేపులు మరియు, ప్రోకేడ్లు ఉల్లాసమైన రంగులలో మరియు, సుందరమైన రంగులో తయారు చేయుచున్నవి.

Shakti Silks శక్తి సిల్కులు పోచార్ ఉత్పత్తులు

శక్తి మిల్స్ లిమిటెడ్, పోచార్ ఛేంబర్స్ పార్సీ లజార్ స్ట్రీట్, బొంబాయి 1.

Shilpi-28

రైలు ప్రయాణీకులకు

ఆభరణాలు, వజ్ర వైడూర్యాలు, గడియారాలు, సిల్కులు, శాల్వలు, కెమెరాలు, సంగీత వాద్యములు, తదితర విశేష వస్తువులు మీ లగేజీలో వున్నయా?

ఉన్నట్లయితే ఆ విలువగల వస్తువులను రైల్వే రవాణాకు అప్పగించేయెడల ఆ విలువగల వస్తువులు ప్రతిప్యాకేజీలోను రు. 300/-లకు మించి వుండేయెడల.

1. బుకింగ్ చేసుకొనే సమయములోనే వ్రాతపూర్వకంగా వాటి విలువ తెలుపండి.

మరియు

2. మీ వస్తువులు నిర్ణయింపబడిన విలువకంటే యెక్కువ విలువ గలిగి వుండేయెడల మామూలు రవాణా చార్జీకంటే ఆ విలువ యెక్కువశాతము చెల్లించండి.

లేనిపక్షంలో వస్తువులు పోవుట, చెడుట, తక్కువగుట మున్నగు వాటికి రైల్వేవారు బాధ్యత తీసుకొనరు.

పైన తెలుపబడిన వస్తువులు మరియు ఇతర వస్తువులను ఐ.ఆర్.సి.ఎ. కోచింగ్ టారిఫ్ నెం. 17 లో "ఎక్సెప్టెడ్ ఆర్టికల్స్" జాబితాలో చూడవచ్చును.

మీకు సమీపంలోనున్న స్టేషన్ మాస్టర్‌ను కలిసేయెడల పూర్తి వివరములు పొందవచ్చును.

సెంట్రల్ & వెస్టర్న్ రైల్వేలు,

వర్తకులకు జరిమానా

హైద్రాబాద్, ఆగస్టు 19

దుకాణములు, వ్యాపార సంస్థల చట్ట నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి, దిగువ పేర్కొన్న దుకాణదార్లకు, హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానం అధ్యక్షుడు, మొదటి తరగతి మేజిస్ట్రేటు జరిమానా విధించారు:

1. మహావీర్ కిరాణా దుకాణం యజమాని, బాకారం, హైద్రాబాదు, జరిమానా మొత్తం రు 5; 2. టిప్ టాప్ హెయిర్ డ్రెస్సర్స్ యజమాని, బాకారం, హైదరాబాదు రు. 5; 3. స్క్వేర్ టేలర్స్, బాకారం, హైద్రాబాదు రు. 5; 4. బుతరాములు, కిరాణా దుకాణం, భోలక్‌పూర్, హైద్రాబాదు రు 5; 5. గఫూర్ అండ్ బ్రదర్స్, సిమెంట్ అండ్ పెయింట్, చిక్కడపల్లి, హైద్రాబాదు రు. 5; 6. ఇంపీరియల్ హెయిర్ డ్రెస్సింగ్ సెలూన్ యజమాని, చిక్కడపల్లి, హైద్రాబాదు రు. 5; 7. వెంకట రమణా కాఫీ వర్క్స్, చిక్కడపల్లి, హైద్రాబాదు రు. 5; 8. విజయలక్ష్మి సైకిల్ టాక్సీ సాయిజమాని, చిక్కడపల్లి, హైద్రాబాదు రు. 5; 9. రామప్రసాద్ రామచందర్, కిరాణ, జనరల్ దుకాణం, నల్లకుంట, హైద్రాబాదు రు. 5.

నాటకోత్సవాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ సర్వంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 19

(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

నానకరాలు	69-0-0 72-0-0
గర్కలు	60-0-0 62-0-0
పాలకుర్కులు	65-0-0 68-0-0
24 నంబర్లు	75-0-0 77-0-0
బంగారుతీగెలు	71-8-0 75-0-0
గుజ్జులు	69-0-0 71-0-0
గొట్టెబియ్యం	
కుసుమబియ్యం	66-8-0 67-8-0
దొడ్డు బియ్యం	61-0-0 64-0-0
నెంబర్లు	64-0-0 66-0-0
సాంబర్లు పా॥	
కొత్త సాంబర్లు	73-0-0 81-0-0
నూకలు	
వరంగల్ సాం. పా॥	
బన్సీగోధుమలు	72-0-0 77-0-0
కున్నులు	65-0-0 67-0-0
కందులు పెద్దవి కొ॥	52 0-0 54 12-0
కందులు చిన్నవి కొ॥	46-0-0 50-8-0
మినుములు	52-0-0 55-8-0
పెసగలు	49-0-0 51-0-0
తెల్లం	54-0-0 68-0-0
పెసళ్ళు కొ॥	45-0-0 52-0-0
తెల్లకొన్నలు	47-0-0 50-0-0
పచ్చకొన్నలు	44-0-0 46-0-0
మిరపకాయలు	200-0-0 250-0-0
పసుపు	122-0-0 180-0-0
ఉల్లిగడ్డ కొ॥	12-0-0 15-0-0
చింతపండు కొ॥	75-0-0 115-0-0
నల్లవులువలు	42 0-0 48-0-0
తెల్లనువ్వులు	159-0-0 184-0-0
సద్దలు	47-4-0 52-4-0
పెద్ద కందిపప్పు	74-0-0 78-0-0
చిన్న కందిపప్పు	66-0-0 70-0-0
పెసరపప్పు	58-8-0 60-0-0
పెసరపప్పు	72-0-0 74-0-0
మినుప పప్పు	74-0-0 77-0-0
ఆముదాలు	68-8-0 70-0-0
లంకపిండి	49-0-0 51-0-0
ఇలాకాయ చి॥	
యెర్రనువ్వులు	145-0-0 150-0-0
యెర్రబొల్లర్లు	52-0-0 54-0-0

(12 శేర్ల మణుగు)

అల్లం	12-0-0 12-8-0
యెల్లిగడ్డ	4-0-0 5-8-0
పల్కునూనె	21-14-0 22-0-0
ఆలుగడ్డ	4-8-0 5-0-0

(16 శేర్ల మణుగు)

ధనియాలు	18-8-0 19-8-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వాడవాడలా స్వాతంత్ర్యోత్సవ వేడుకలు

సాహిత్యగోష్ఠి

హైద్రాబాద్, ఆగస్టు 19

పదమూడవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున 15-8-1960 న సాయంకాలము 5 గంటలకు కృష్ణరాయలాంధ్ర నిలయమున తెలుగు సాహిత్య గోష్ఠి కళా నికేతనము పక్షమున జరుపబడెను. ఈ గోష్ఠికి శ్రీ దాశరథి అధ్యక్షత వహించిరి. శ్రీ జంజాల పాపయ్య శాస్త్రి, శ్రీ ఆరుద్ర, శ్రీ గోరాశాస్త్రి ఉపన్యసించారు.

శ్రీ జంజాల పాపయ్య శాస్త్రి పోతన రచన సరళంగా, సామాన్య జనానికి అర్థమగునట్లు భావికవుల కుభము కొరకు వ్రాసిరియని తెలిపిరి. అనంతరం గోరాశాస్త్రి "వచన సాహిత్యము సామాన్యజనుని ఆకర్షించునని, పద్య సాహిత్యము వైపు పదిమంది వెళ్ళుతే వచనసాహిత్యము వైపు 90 మంది వెళ్ళుట చూస్తూనే యున్నామనీ ప్రపంచములో బహుమతులు అధిక సంఖ్యలో వచన సాహిత్యమునకు లభించిన కారణముగా దాని ప్రసిద్ధి పెరలనుగుచున్నదనీ అన్నారు.

గోరాశాస్త్రి అభిప్రాయమును ఖండించుచు శ్రీ దాశరథి:- "ఒక సినిమాతార నగరానికి వచ్చిన నగరములోని 12 లక్షల ప్రజలనుండి 11 లక్షల ప్రజలు తారవైపు, దేశానికి రాష్ట్రపతియైన డా॥ రాజేంద్రప్రసాద్ వస్తే ముగ్గురే వెళ్ళి చూచుచున్న విషయమును గూడ గ్రహించుతూనే యున్నామన్నారు.

జంగంపల్లి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున స్థానిక అభ్యసన పాఠశాల విద్యార్థులు ప్రభాత్ ఫేరి నిర్వహించారు. పాఠశాల, గ్రామ పంచాయతీ, గ్రామసేవా సమితి, గంగపుత్ర సంఘము, హరిజనవాడ దగ్గర పతాకారోహణ కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంతో జరిగాయి.

శ్రీ బంగారు నారాయణాచార్యులు ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర్యదిన పాఠస్త్యాన్ని గురించి ఉపన్యసించారు. శ్రీ దేమె లచ్చిరెడ్డి సర్పంచ్‌గారు ఈ సందర్భములో బడికి పై తరగతుల యేర్పాటుకై కావలసిన మొత్తము విరాళాలు వసూలు చేయబూనుకున్న సంతోష వార్త తెలియజేసిరి.

మధ్యాహ్నము అటల పోటీలు, రాత్రి గం. 8ల నుండి గం. 12లవరకు హాస్యప్రధానమైన నీతి పాటలతో విద్యార్థుల రమణీయమైన కోలాటలు "రంజిత సింహుడు" బుర్రకథ "ధృవుడు" నాటిక విఘ్నేశ్వరునిపై భక్తి పద్దమ్మగారి పట్టుచీర జగద్గుర్వు నాటికలు చౌచౌ ప్రదర్శనములు మరియు ప్రధానోపాధ్యాయులగు శ్రీ వి. నారాయణాచార్యులు బడి మొత్తము విద్యార్థులకు ఆటలకు బదులుగా అభ్యాసము చేయించుచున్న యోగాసనముల ప్రదర్శనముగావించి వీని వలన గల్గులాభములు ప్రధానోపాధ్యాయుల వారిచే వివరింపబడెను.

ఆటల పోటీలలో నెగ్గిన వారికి కోలాటల జట్టునకు ఉత్తమనటులకు బహుమతులివ్వబడెను.

మహేశ్వరం

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున ఉదయమునే ప్రభాత్ ఫేరి గావించబడినది. 8-30 నిమిషములకు ప్రధానోపాధ్యాయులు శ్రీ శివనారాయణ గారిచే జండావందనము గావించబడినది. 9-00 గంటలకు శ్రీయుతగౌను ద్దీన్ పంచాయత్ కమిటీ అధ్యక్షులగారిచే శాస్త్రవిజ్ఞానగదికి ప్రారంభోత్సవము జరుపబడినది. 9-30 నిమిషములకు ఆటలపోటీలు జరిపి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచబడినవి.

తదుపరి శ్రీ డి. సుదర్శన్‌రావు (గ్రామసేవక్)గారి ఉపన్యాసముతో కార్యక్రమము ముగింపబడినది. విద్యార్థులకు అల్పాహారవిందు జరుపబడినది.

నారాయణపేట

15-8-60 రోజున మండల కాంగ్రెసు కార్యాలయముపై మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. రాజమల్లయ్యగారు జండావందనము చేసినారు. తదుపరి స్వతంత్ర దినోత్సవ విశేషములు వెల్లడించినారు. ఇదే రీతిగా పట్టణములో ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జండాలు ఎగురవేయబడినవి. రాత్రికి పట్టణములో దీపములతో మరియు లైట్లతో అలంకరణచేయబడినది.

బొల్లారం

స్వాతంత్ర్య దిన మహోత్సవము శ్రీ వి. ముత్యాలరావు యం.యల్.ఏ. గారి ఆధ్వర్యాన జరిగినది. యం. నుబ్బారావు ప్రముఖులు హాజరయినారు. శ్రీ వి. ముత్యాలరావు ధ్వజారోహణము చేసారు. జాతీయ గీతములు పాడిన తరువాత అతనిఅధ్యక్షతలో ఒకసభ ఏర్పాటుచేశారు. అందులో పలువురు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యమును గురించి ఉపన్యసించిరి. కొందరు గాయనీ గాయకులు జాతీయ గీతములనుపాడిరి. తరువాత కొత్తగాజరిగినమంత్రిమండలియొక్క ప్రమాణస్వీకారములు జరిపించారు. మంత్రివర్గము గవర్నర్ శ్రీ రామకృష్ణమూర్తి (హెచ్. యం. టి. యస్.) ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఉపముఖ్యమంత్రి: వి. సుదర్శన్ క్రిమశిక్షణమంత్రి శ్రీ యన్. లక్ష్మణ్ ఆటలమంత్రి: శివకోటప్ప, సహాయ; జి. గుణి, చేతిపరిశ్రమల మంత్రి: యన్. బాలబ్రహ్మచారిసహా. గణేశన్ సాంఘిక సంక్షేమ మంత్రిణి జయమణిఅవేళ మొదలగువారు తరువాత సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన ఆటలపోటీలు జరిగాయి. గెలిచిన వారికి బహుమతులిచ్చిన తర్వాత అల్పాహారవిందు జరిగిన తరువాత కార్యక్రమము ముగిసినది.

సంగారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఉదయము ప్రభాతఫేరి యనంతరము 6 గంటలకు మాణిక్య ప్రభు మందిరమున జండావందనము జరుపబడెను. పిమ్మట జిల్లా కాంగ్రెసు భవనమున లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెసు ప్రసిడెంటుగారు జండావందనము గావించిరి. 8 గంటల నుండి ప్రభుత్వ భవనాలపై పాఠశాలలు స్థానిక సంస్థలయన్నిటిపై జాతీయ పతాక మెగురవేయబడెను.

పోలీసు పరేడు మైదానమున కలెక్టరు టి. యన్. కపూరుగారు పతాక వందన సందర్భమున 13 ఏండ్లు జరుపుకొన్న స్వాతంత్ర్య దినోత్సవములను కొనియాడుతు ప్రజలంతా ఐకమత్యమునుపనిచేసినానాడే దేశాభివృద్ధి కాగలదని స్వాతంత్ర్యము నార్జించిన యమరవీరులను కొనియాడుతు యుపన్యసించిరి. జిల్లా పరిషత్ ప్రసిడెంటు నారసింహారెడ్డిగారు కృష్ణమాచారి ఎం.ఎల్.ఏ గారు పరిక్ ఉపాధ్యక్షులు శ్రీ రామారెడ్డిగారు పటనుచెరువు సమితి ప్రసిడెంట్ రామచంద్రారెడ్డిగారు, విభేదాలను విడనాడి నిస్వార్థముగా పాటుపడిన తృతీయ ప్రణాళిక విజయవంతముగా కొనసాగగలదని ఉపన్యసించిరి.

మున్సిపలు కమిటినుండి యివ్వబడిన వంద రూపాయిల పుస్తకములను, ప్రసిడెంటు గాదె శంకరయ్యగారి యధ్యర్యమున కలెక్టరు టి యన్. కపూరుగారు ప్రాథమిక బాలికా పాఠశాల బాలబాలికలకు పంచిపెట్టిరి.

సాయంత్రము పరేడు మైదానమున ఆటలపోటీలు బహుమతి ప్రదానములు జరుపబడెను. సాయంత్రము ఉన్నత పాఠశాలలో నాటక ప్రదర్శనములు గాన వినోద కార్యక్రమములు గావింపబడెను. రాత్రి దీపోత్సవాలంకారము మరియు మున్సిపలు ప్రసిడెంటు గాదె శంకరయ్యగారి యధ్యర్యమున యూసుఫ్ ఖవ్వాలి మజీదు యెజాజుగారు గానముచేసిరి.

తెలాపురము

ప్రజా గ్రంథాలయము ముందు సర్వ గ్రామాధికారి శ్రీ వి. వెంకట్ రెడ్డిగారి అధ్యర్యాన, శ్రీ పి. రాంకృష్ణయ్య (సర్ పంచ్)గారిచే త్రివర్ణ పతాక మహోత్సవము జరుపబడెను. 13 వ స్వాతంత్ర్య దినోత్సవంగూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. మాధవరావు ప్రసంగించారు. పథానంతరం పిల్లలకు అల్ప ఆహారములు పంచిపెట్టబడినవి. రాత్రి 9-0 గంటలకు "స్టేజిడ్రామా" చేయబడినది. శ్రీ యల్. నాగయ్యగారి వందన సమర్పణతో నాటి కార్యక్రమము ముగిసినది.

ఖాజిపేట

ది. 15 ఆగస్టు సోమవారం ఉదయము మన భారత స్వతంత్ర దినోత్సవము శ్రీ కె. సత్యనారాయణ అసిస్టెంటు ఇంజనీయరు సెంట్రల్ రైల్వే గారిచే మా మండల కాంగ్రెస్ వారి పక్షమున జరుపబడినది. యీ వుత్సవముకు మా గ్రామ ప్రముఖులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనిరి. పతాక ఉత్సవ తదనంతరము కాజిపేట వర్తక సంఘము వారిచే అల్ప ఆహార విందుజరుపబడినది.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, ఆగస్టు 21

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా 7-15 అమరవాణి సంస్కృతకార్యక్రమము, 7-30 ఎస్ ఎస్. బాలముకుంద్ ఖయాల్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్‌ట్యూన్స్, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు కొత్త పాటలు (ఉర్ దూ), 9-00 "బచ్చోంకేలియే" పిల్లలకు (ఉర్ దూ), 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, ప్రశ్నావళి, మీరుకోరిన పాటలు ఇష్టాగోష్ఠి, మంగళం, 1-30 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 1-50 తె-వా, 2-00 డి.వి.పలూస్‌కర్: భజన్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము చిన్న పిల్లల కార్యక్రమము, బృందగానం, చప్పునచెప్పండి, సుభాషితాలు, హాస్యము, పాట నేర్చుకోండి, ఇబి-అబి, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 "నగరవాణి" "బొమ్మరిల్లు" ఇబ్సన్ డాల్స్ హౌస్‌కి రేడియోఅనుసరణ: ఐ. దక్షిణామూర్తి, లలిత సంగీతము, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్ దూ), 8-00 చిత్రసీమ, 8-30 ఎస్.ఎస్, బాలముకుంద్: ఖయాల్, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 ఎస్.ఎస్. బాలముకుంద్: ఖయాల్, 10-00 పుష్పాంజలి శ్రీ॥ శే॥ విష్ణుదిగంబర్ పటాస్‌కర్ స్మృత్యంజలి, నిర్వహణ: వి.వి. శ్రీఖండే, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

49.09 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవరె, 8-45 కె. పుష్ప, పి. కుప్పుస్వామి: వయొలిన్, వి.ఎస్.లక్ష్మీనారాయణ్ మృదంగం, 9-30 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎవరె, 2-10 శాస్త్రీయ సంగీతము, 2.20 హైద్రాబాదు ఎవరె, 8-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విరాటపర్వం తోలుబొమ్మలాట, ప్రకటనలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్‌గీతం, అభ్యుదయవేదిక, 7-30 కె. పుష్ప, 8-00 హైద్రాబాద్ ఎవరె, 9-15 "సాహిత్యము" అను విషయముపై శ్రీ ఎమ్. సత్యనారాయణ ప్రసంగమునకు అనువాదము, 9-30 హైదరాబాద్ ఎవరె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35 దేశభక్తి గేయము, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 "అమరవాణి" (హైదరాబాదునుండి రిలే), 7-30 ఎ.ఐ.ఆర్. వాద్య బృందము, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 షేక్ హుసేన్ సాహెబ్ క్లారినెట్, 1-00 లలితసంగీతం, 1-30 గాత్ర సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 సుబ్బారాయుడు - హాస్య నాటిక- రచన: మొక్క పాటి నరసింహాశాస్త్రి, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 ఉభయకుశలోపరి, 7-45 లలిత సంగీతం: టి. బసవకుమారి, 8-00 డి. పాండురంగరాజు, ఎ. రామస్వామి: వయొలిన్, కె. హనుమంత రావు: మృదంగం, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: టి. బసవకుమారి, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 షేక్ హుస్సేన్: క్లారినెట్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అఖరి వారము

కమల్ అమ్రోహిస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

రాయల్

హైదరాబాద్

నేడు 3 ఆటలు 3-15, 6-15, 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

(Trupix)

రు. 5/- లకు రేడియో



ఈ రేడియో విద్యుత్ మరియ బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంతము నిచ్చును. మా నూతన స్కీమ ప్రచారమునకై యిది ప్రవేశపెబడుచున్నది పూర్తి తృప్తి కొనంగున లేనియెడలడబ్బువాపసు నిరాశచెంద వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House, Goal Bagh/ (R- 10) Amritsar

నేడే చూడండి!

చందమామా వారి

సిపాయి కూతురు

తా॥ జమున, సత్యనారాయణ గుమ్మడి, రమణారెడ్డి.

నూర్ మహల్

అంబర్‌పేట

ఆటలు: 3-30, 6-30, 9-30

(Nima)

4 వ సంయుక్త వారము

పక్షిరాజా వారి

* విమల *

(తెలుగు)

సాగర్ హైద్రాబాద్. & అజంతా సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్.

(Trupix) —ఫ్రమియా విడుదల

5 వ వారము

జీవన్ పిలిమ్స్ వారి

పతివ్రత

(తెలుగు)

తా॥ సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, డెమిసి గణేశన్.

రీగల్ - హైద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) జాగృతి పిక్చర్స్ రిలీజ్.

4 వ సంయుక్త వారము

రాజ్‌కళా వారి సాంఘిక చిత్రము

ఏక్ కే బాద్ ఏక్

తా: దేవానంద్, నూతననటి శారద, తరల, ప్రభుదయాల్, ఎస్. కె. పేథిమ్, రాధాకృష్ణన్, హీరాలాల్.

షకీలాబాను భూపాలి, ఖవాలి కార్యక్రమపు 2 రీల్స్ చూపబడును.

అశోక్ హైద్రాబాదు & మనోహర్ సికింద్రాబాదు

ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు షీష్ మహల్ - రాయ్‌చూర్.

(Trupix) —ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము.

శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి

వీరజగ్గడు

(తెలుగు)

మాటలు, పాటలు: ఆరుద్ర సంగీతం: పామర్తి.

దర్శకత్వం: చంద్రకాంత్.

కమల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.

ఆటలు: 3-15, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు లక్ష్మీ - వరంగల్.

—పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము

కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.

భార్గవీ ఫిలిమ్స్ దేవాంతకుడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, యస్. వి. రంగారావు,

దర్శకత్వం: సి. పుల్లయ్య.

దీపక్ హైద్రాబాద్ & మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు మార్కండేయ- వరంగల్. అశోక్- నిజామాబాద్.

(Nima) —ఈస్ట్ ఇండియా రిలీజ్.

గ్రామ వార్తలు

ఖానాపూరు మిడిల్ కమ్ హైస్కూలు దుస్థితి

ఖానాపురం, ఆగస్టు 19

ఖానాపూర్‌లో ఈపాఠశాలప్రాథమికపాఠశాలనుండిఉన్నతపాఠశాలగా మార్చడానికి ఎన్నియో ఇక్కట్లుపడవలసి వచ్చినది 1954 మొదలు 1960 వరకు 11 వ తరగతి ప్రభుత్వ అజ్ఞచే తెరువబడినది. ఈమధ్య సంవత్సరాలలో పిల్లలకు తరగతి ఏర్పాటుకాక పోవడంచేత వీరవారు పైకిపోను లేక చాలామంది విద్యార్థులు చదువు విరమించారు ఇప్పుడు ఉన్నత పాఠశాలగా మారినది కాని తగిన ఉపాధ్యాయులులేక బోధన సరిగాలేదు. ఈపాఠశాలలో మొత్తం ఉపాధ్యాయులసంఖ్య 12ముంది; వీరిలో నల్గురు మిడిల్ ప్యాసైనవారు, ఇద్దరు పట్టభద్రులు మిగిలినవారుమెట్రిక్యులేట్లు. వీరిలో హైస్కూలు తరగతులకుచెప్పువారు నిజానికి ఇద్దరు. వీరు ఏయేపాఠములు ఏయేతరగతులకు చెప్పగలరు?

శ్రీ హెడ్‌మాస్టరుగారు కాలేజీనుండి రావడంవల్ల చాలా నేర్పుతోనే పని చేయుచున్నారు. ఈపరిస్థితులు విద్యాశాఖ డైరెక్టరుగారికి నాలుగు పర్యాయములు తెలుపబడినవి. ఇప్పటికైనా ముగ్గురుకట్టభద్రులను ఒక్క తెల్గు పండితుని ఒక్క డ్రిల్ మాస్టరును పంపవలెను. (ఒ వి)

పంచాయతీ సంఘ సభ్యుల శిక్షణాతరగతులు

తాండూరు, ఆగస్టు 19

తాండూరు పంచాయతీ సమితిలో ఇచెల్లి గ్రామసేవకుని అలక్షాలోని గ్రామపంచాయతీ సంఘ ఉపాధ్యక్షులకు సభ్యులకు ఇచెల్లి గ్రామములో శిక్షణాతరగతులు నిర్వహించబడినవి. వ్యవసాయం, పశుపోషణ, పంచాయతీల పరిపాలన, పౌరశిక్షణ, సంఘసేవ యువజన మహిళాభ్యుదయము,పంచవర్ష ప్రణాళికలు- గ్రామ ప్రణాళికలు, కుటీర పరిశ్రమలు- నిర్బంధ విద్యా విధానము- పాఠశాలల నిర్వహణ. సమాజ అభ్యుదయ విస్తరణ పద్ధతులు, ప్రజాస్వామ్యవికేంద్రీకరణ జిల్లాపరిషత్తు పంచాయతీ సమితుల అక్షులు- మొదలగు విషయాలపై జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ వి- కె రాధాకృష్ణగారి పర్యవేక్షణలో విస్తరణశాఖ ఉద్యోగులచే జయవ్రదంగా శిక్షణతరగతులు నిర్వహించబడ్డాయి.

దివాన్‌దేవిడీ వద్ద

వేలం అమ్మకము

రేపు ఉ॥ 10-00 గంటలకు

దేవిడీల నుండి తీసివేయబడిన రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాఫ్‌టర్లు, తలుపులు, కిటికీలు, బరన్ బీమ్స్, గర్డర్లు, ఇంకుషీట్లు, మంగుళూరు పెంకులు, అనేక రకముల నిర్మాణపు వస్తువులు, హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క లేల్యాండ్ మరియు జీపు విడిభాగాలు, 700 పోలెండ్ సైకిల్ సీట్లు, సీట్ల తయారీకి చర్మపు షీట్లు, అదనముగా ఫర్నిచర్, కార్కరీ, డ్యూరీలు, సైకిళ్ళు, ఉపయోగించబడిన ఫర్నిచర్ మరియు అనేక రకముల ఉపయోగకరమైన వస్తువులు.

నేడే తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్,
దివాన్‌దేవిడి, ఫోన్ నెం. 5111.

చిట్యాల గ్రామంలో కివ తరగతి ప్రారంభోత్సవము

చిట్యాల, ఆగస్టు 19

నార్కట్‌పల్లినాన్ జ్లాకుపాంతంలోని చిట్యాల గ్రామములో ఆరవ తరగతికి నల్లగొండజిల్లా పరిషత్ అధ్యక్షులు ప్రారంభోత్సవము చేశారు.

ఈ సందర్భములో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేయబడినది- సమావేశములో నల్లగొండజిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ శ్రీ సి వి. నర్సింహారెడ్డి ప్రభుత్వం ప్రజానీకానికి చేస్తున్న సౌకర్యాలను ప్రజలు వినియోగించుకొని దేశాభ్యున్నతికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. మరికొందరు గ్రామ ప్రముఖులు కూడా ఉపన్యసించారు. స్థానిక పాఠశాలలో స్థలాభావం చేత రెండుతరగతులను స్థానిక కమ్యూనిటీ హాలులో నడుపగలందులకు ప్రజలు కోరగా జిల్లాపరిషత్ అధ్యక్షులు అనుమతించారు.

ఖాదరాబాదులో సువర్ణనాణెములు

జోగిపేట, ఆగస్టు 19

జోగిపేటకు సుమారు 10 మైళ్ళ దూరానగల ఖాదరాబాద్‌లో సువర్ణనాణెములు దొరికినవి. కొన్ని నెలల క్రితం ఖాదరాబాద్ నివాసి శ్రీ వట్టువల్లి రాంలు కుటుంబం వారు ఖరీదు చేసిన స్థలంలో నూతన భవననిర్మాణముకయి పునాదులుతీయుచుండగా ఒక చిన్న పెట్టెలో బంగారునాణెములు దొరికినవి అప్పటి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ గారు పంచేశారో భగవంతునికే తెలియాల కాని ప్రస్తుత శ్రీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారు, శ్రీ సబ్ ఇన్‌స్పెక్టర్ గారలు పై అధికారుల ఆజ్ఞననుసరించి కేసు రిజిస్టరు చేసినారు. ఈ నాణెములు ఒక్కొక్కటికి శిన్నర మానముల తూకంకలిగి కొన్నిటిపైబ్రహ్మ,కొన్నిటిపై ఖడ్గమెత్తినవ్యక్తి మొదలగు చిత్రములతో ఏదో లిపిలోఉన్నవి. (స్వ. వి.)

నారాయణపురం సమితి ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

నల్లగొండ, ఆగస్టు 19

నారాయణపురం సమితి ఉపాధ్యాయసంఘం సర్వసభ్యసమావేశము కేంద్ర ప్రాథమిక పాఠశాల కొంపెల్లిలో యిటీవల శ్రీ ఎన్. రంగయ్య (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి గత సంవత్సరము నివేదికను సమర్పించిరి. 1960-61 వ సంవత్సరమునకు ఈక్రిందివారు ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:- డి. కృష్ణమూర్తి నారాయణపురము) ఉపాధ్యక్షులు:- సత్యనారాయణ (పలివెల), కార్యదర్శి:-వి. మోహన్ రెడ్డి (నారాయణపురము), సంయుక్త కార్యదర్శి:- టి. నర్సింహం (కొంపెల్లి), కోశాధికారి.- యాదగిరాచారి (సర్వేలు).

సూర్యాపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహ ప్రతిష్ఠాపన

సూర్యాపేట, ఆగస్టు 19

స్వాతంత్ర్య దినోత్సవమునాడు సూర్యాపేటలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములువిగ్రహప్రతిష్ఠాపన స్థానిక వర్తకసంఘంఆధ్వర్యమున శ్రీ వెంపటి బుచ్చయ్యచే నిర్వహించబడినది- స్థానిక మేనిసిపల్ చైర్మన్ శ్రీ డాక్టర్ శర్మ అధ్యక్షత వహించారు. తాను వ్రాసిన "ఆంధ్రరాష్ట్రం" అను కావ్యమును శ్రీ సి. హెచ్. శంకర్ రావు (నల్లగొండజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు) పఠించారు. రచయితను 216 రూ.లతో సంఘం సత్కరించింది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 19	
ప్రారంభం	30 92
ముగింపు	30 94

లేఖావళి

ఆదిలాబాదు జిల్లాలో ఆర్. టి. సి. బస్సుల అసౌకర్యం

అయ్యా!

ఆదిలాబాద్ జిల్లాలో బస్సులడిపో నిర్మల్. ఈ నిర్మల్‌కు వంపుబస్సులు సర్వసాధారణముగా చాలా పురాతనమైనవి అగుటచే ఉన్న వాటిలో పది బస్సులు చెడిపోయినవి. మిగిలిన పది బస్సులు అంతటా తిరగలేవు ప్రత్యేకముగా ఖానాపూర్‌కు నిర్మల్ నుండి ఒక్క సర్వీసు నడుచును మంచిర్యాల రోడ్డుకు దినం ఆరు బస్సులు ఉన్నప్పటికిని నిర్మల్‌లో ప్రభాత్ సర్కస్ నడుచుచుండడంచేత చాల దూరం నుండి జనం రావడంచేత లక్షెట్టిపేట దాటిన తర్వాత తూగా నిర్మల్ వచ్చుచున్నవి. ఇట్లు రావడం చేత ఇతర స్టేజిలలోని జనం ఒక్కొక్కసారి రెండురోజులుండి కూడ నిర్మలకు వచ్చుచున్నారు. గవర్నమెంటు పనివారు తొందరగా పనియందుటచే లారీలలోను, జీపులలోను వచ్చుచున్నారు. మిగిలిన వారు రావడానికి ఖానాపూర్ నుండి చాల కష్టముగా నున్నది. ఇచ్చట నుండి వెళ్ళదే సర్వీసుకూడ నియమముగా నడవడం లేదు. అది ఒకొక్కసారి గుత్తాలకు కూడ పోవుచున్నది. దీనిచే ప్రజలకు చాల ఇబ్బందిగా ఉన్నది వర్షాలరోజుల్లో పరిస్థితి చెప్పనక్కరనే లేదు

ఖానాపురం | ఇట్లు
19-8-60 | టి. నారాయణ స్వామి

కరీంనగరం జిల్లాలో విద్యాభివృద్ధి

ఈ సంవత్సరం కార్యక్రమం

కరీంనగరం, ఆగస్టు 19

1960-61 లో ద్వితీయ ప్రణాళిక క్రింద విద్యాసౌకర్యాల్ని పెంపొందించేందుకుకరీంనగరంజిల్లాలోరు.459198 ఖర్చు చేయబడును.

గ్రామాలన్నిటికి విస్తరించేటట్లు 55 ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించబడుతాయి. ప్రతి పంచాయతీ సమితి బ్లాకుకు ఐదు మధ్యాహ్న భోజన కేంద్రాలు-అంటే మొత్తం 50 కేంద్రాలు-యీ సంవత్సరము నెలకొల్పబడుతాయి.

ఈ జిల్లాలో యిప్పటికే ఉన్న 16 కార్యాలయాలకు తోడు మరో ఆరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయాలు నెలకొల్పబడుతాయి.

30 మంది ప్రెయిన్డు ఉపాధ్యాయులు, 18 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, 15 గురు తెలుగు పండితులు ఈ సంవత్సరం వివిధ పాఠశాలలకు కేటాయించబడుతాయి.

హుజూరాబాద్,జగిత్యాల తాలూకాలలో రెండు బేసిక్ శిక్షణ పాఠశాలలు ప్రారంభించబడినవి. 1961-62 నుండి నిర్బంధ ప్రాథమికవిద్యకు తగు చర్యలు గైకొనబడుతాయి.

కవి సత్కారము

దైవముదిన్నె, ఆగస్టు 19

వల్నాడు తాలూకా బోడిలవీడు వాస్తవ్యులు గద్వాల మాజీ ఆస్థాన కవి అగు శ్రీపోకూరి కాశీవిశ్వనాథులచే శ్రీ వీర తిమ్మమాంబా చరిత్రను బుర్రకథగా రచయింపజేసి కృతినందిన ఆదోని తాలూకా దైవముదిన్నె వాస్తవ్యులు శ్రీ ఆర్. రామారెడ్డిగారి కుమారుడు శ్రీ సోమేశ్వర రెడ్డి అవధానులవారిని రు. 516 సమర్పించి సత్కరించిరి. త్రయర్థి కావ్య నిర్మాతయగు శ్రీ అవధానుల వారికి కేంద్ర ప్రభుత్వముకూడా 1959 నవంబరు నుండి నెలకు రు. 50 గౌరవ భృతి నొసంగుచున్నది.

నగర వార్తలు

నగర యువజన కాంగ్రెసు

నగర యువజన కాంగ్రెసు ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా కె. మహీధర్ రావు ఎన్నికయినారు. ఎన్నికైన మిగతావారు మహ్మద్ అబ్దుల్ ఖాదర్ టి. వి. సత్యనారాయణ (కార్యదర్శులు) పి. రాధాకృష్ణరావు వి వై. సి. సి. డెలిగేట్.

భాగ్యనగర్ కూరగాయల ఉత్పత్తిదారుల సరఫరా దార్ల సంఘం

భాగ్యనగర్ కూరగాయల ఉత్పత్తిదారులు సరఫరా దారుల సంఘం ఈనెల 1 వతేదీన మీరాలం మండీవద్ద తెరువబడినది ఈ కార్యక్రమానికి అహ్మదలీఖాన్ ఎం ఎల్. ఏ. అధ్యక్షత వహించాడు.

పారివారిక సత్సంగము

నగర వైదిక ధర్మ ప్రచార సమితి తరపున 20- 8- 60 ఆదివారము ఉదయము గం॥ 8 నుండి 10 వరకు తోపుఖానామజీదు (ఆంజనేయస్వామి ఆలయము)గోషామహాల్ సబిన్స్ పెట్రన్సుకు క్వార్టర్సు యెదుట శ్రీయుత గుజ్జాసీతారామయ్యగారిగృహమున పారివారిక సత్సంగము జరుగును. శ్రీ పం॥ మున్నాలాల్ మిశ్రగారి భజన శ్రీ పం॥ ఋతుదేవ శర్మగారి ప్రవచనము జరుగును.

మంథెన "బస్సు స్టాండు" దుస్థితి

హైద్రాబాద్, ఆగస్టు 19

కరీంనగరము జిల్లాలో "మంథెన" ఒక తాలూకా కేంద్రము. రోజు ఇచ్చటినుండి ఎనిమిది బస్సులు కరీంనగరం మరియు వెంకటాపురమువరకు పోవుచున్నవి, వచ్చుచున్నవి. ప్రతిదినము కొన్నివందల మంది ఈ బస్సులపై ప్రయాణము చేయుచున్నారు. కాని ఇచ్చట ప్రయాణీకుల సౌకర్యార్థము ఒక వెయిటింగు షెడ్డు లేనందున స్త్రీలు, పిల్లలు, వృద్ధులుఎండలో ఎండి, వానలో తడిసి నానా అవస్థలు పడుచున్నారు. ఇంతకుముందు స్థానిక మున్సిపాలిటీ వారి ధర్మమా అని ఒక పూరిగుడిసె ఉండినది. కాని అది ఏ గాలి దుమారమునకో కొట్టుకొని పోయినది. దాని అవశేషములు, గుంజలు మరుయు వాసములను ఎవరో ఎత్తుకొనిపోయినారు.

ఇచ్చట ప్రస్తుతము మార్కెటు ఉన్న స్థలములో రోడ్డు ట్రాన్స్‌పోర్టు వారు ఒక పెద్ద విశ్రాంతి మందిరము నిర్మించుటకు 4 సంవత్సరముల క్రితము సర్వేకొరకు వచ్చినారు. మరియు అందు నిమిత్తమై స్థలము కూడ నిర్ణయించి సరిహద్దు స్తంభములు కూడ పాతినారు. కాని ఇంతవరకు వెయిటింగు హాలు నిర్మాణ కార్యక్రమము చేపట్టబడలేదు. ఈ విషయమై స్థానిక నాయకులు కూడ తగు శ్రద్ధతీసుకుంటున్నట్లు కనపించడము లేదు.

(ఒ.వి)

తెలంగాణ బెస్త మహాజనసంఘము

హైద్రాబాద్, ఆగస్టు 19

మద్రాసులోని ఆర్మగ్యాన్ వీధిలో 80.107 భవనమునందు శ్రీయుతులు గుంటి రామస్వామి, యిటికల వెంకయ్య, (ఆటిపాముల) గారి అధ్యక్షతన పై సంఘ ద్వితీయ, సర్వసభ్య సమావేశము జయప్రదముగా జరుపబడినది. 150 మంది సభ్యులు హాజరయినసభలో, చెన్నపురి ఆంధ్రి ముదిరాజసంఘము కార్యకర్తలు, శ్రీయుతులు చెరుకూరి వెంకయ్య రాజు, మామిడి అంజయ్యరాజు, కొంగితల రాములు రాజుగారు ఉపన్యసించిరి.

అతర్వాత నూతన కార్యవర్గమును, ఈదిగువ నుదహరించిన వారిని ఎన్నుకొనిరి. అధ్యక్షులు శ్రీయుతులు: కాయనర్సయ్య, ఉ॥ అ॥ సోమన బోయిన యెల్లయ్య, నంగునూరి చిన నర్సయ్య ప్రధాన కార్యదర్శి శ్రీయుతులు సింగరం కొండయ్య, సహ కార్యదర్శులు శ్రీయుతులు: యేర్వ నర్సయ్య, తుంగునూరి వెంకయ్యను సంయుక్త కోశాధిపతులు శ్రీయుతులుఇటికల కిష్టయ్య, యేర్వ వెంకటేశము కమిటివర్గము, శ్రీయుతులు సింగరం పిచ్చయ్య, రచ్చ రామయ్య, నర్లచినవీరయ్య, బోగుం రామస్వామి,గుడిలోయినమారయ్య పూస రామస్వామి, కొప్పుచెంద్రయ్య పబ్బురామయ్య, అనుమాస చినవీరస్వామి, గోదుమల రాములు, అంబటి శివ్వయ్య, సంగునూరి చినవీరస్వామి, గంగదారి చిన వెంకటేశము గారలు ఎన్నికైరి. సభకు హాజరయిన కొందరు సభ్యులు, పై సంఘ సహాయార్థమై వారివారిఉదారబుద్ధితో రూ.181-16 నయాపైసలు విరాళముగా యిచ్చి సభ జయప్రదము గావించిన మహనీయులకు సంఘముతరపున మరియు కార్యవర్గము తరపున, మా యొక్క కృతజ్ఞత తెలుపుటకు సంతోషించుచున్నాము.

మద్రాసు లయోలా కాలేజ్ ఆటల పోటీలు

మొట్టమొదటిసారిగా వివేకవర్ధని కాలేజి జట్టు ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 19

మద్రాసులో లయోలా కాలేజీ వారు ప్రతిసంవత్సరం దక్షిణభారత కాలేజీలకు బాల్-బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్- టెన్నిస్, బాస్కెట్-బాల్, వాలీబాలు ఆటలలో ఆగస్టు సెప్టెంబరు మాసములలో పోటీలు జరుపుతారు. ఈ సంవత్సరము ఆగస్టు. 20వ తేదీన ఆటల పోటీలు ప్రారంభమవుతాయి. అందు వాలీబాల్ ఆటలో గుంటూరు, హిందూ కాలేజీ జట్టు చాలా సంవత్సరములు విజయము పొందింది. బాల్-బ్యాడ్మింటన్ ఆటలో క్రితం మూడు,నాల్గు సంవత్సరాల నుంచికాకినాడ,భీమవరం కాలేజీల వారిదే పైచేయి.

ఈ సంవత్సరము మొట్టమొదటిసారిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధకాలేజీ ఐన వివేకవర్ధని కాలేజీ, హైద్రాబాదు వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటలలో పోటీచేస్తున్నది. ఈ జట్టు 18 వ తారీకున మద్రాసు ప్రయాణమై వెళ్ళినవి. అందుపాల్గొను క్రీడాకారుల వివరాలు ఇవి.

బాల్-బ్యాడ్మింటన్:

శ్రీయుతులు డి. సూర్యనారాయణ రాజు, యస్. సూర్యనారాయణ, భాస్కరరావు, సుంకరనీడి వేణుగోపాలరావు (హైద్రాబాదు, ఆంధ్ర రాష్ట్ర ఆటగాడు) టి. నాగేశ్వరరావు (కాలేజీ క్రీడాసంఘం కార్యదర్శి) శంకరరావు, చెంచురెడ్డి, సూరిబాబు. ఏ.వి సుబ్బారావు, వాలీబాలు; శ్రీయుతులు డి.జయపాల్ రెడ్డి (కెప్టెన్) కె. రంగారావు, ఏ మధుసూదనరెడ్డి, మంజూర్ అహ్మద్, రామచంద్రారెడ్డి, యమ్. నరసింహారెడ్డి, సత్యదేవ్.

ఈ జట్టుకు శిక్షకులుగా శ్రీ బి.జి. చౌదరి (ఫిజికల్ డైరెక్టరు) మేనేజరుగా శ్రీ పి యస్.రావు(వైస్-ప్రిన్స్‌పాల్) వెళ్ళారు.

కొర్విపల్లి సమీపమున బస్సు ప్రమాదం

60 మంది ప్రాణ రక్షణ

మెదక్, ఆగస్టు 19

మెదక్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీ కొర్విపల్లి నర్సింగరావు గారిట్లు ప్రకటించుచున్నారు.

14వ తేది ఉదయము 6 గం.లకు హైద్రాబాద్‌కు పోవుబస్సునుండి 60 మంది ప్రయాణీకులు ప్రయాణము చేయుచుండిరి బస్సు మొదటి భాగం యెక్సిల్ విరిగి విన్నము కావడము వలన బస్సుయొక్క బావిలో పడిపోయినది. బస్సు డ్రయివర్ గారు ఎంతో ప్రయత్నించి జాగ్రత్త చూపకుంటే ప్రజల ప్రాణాలు దక్కకుండేవి. నర్సింగరావుగారు నీటిలో పడిన కొందరిని గట్టుకు చేర్చిరి. తక్కినవారు ప్రాణము దక్కించుకొనిరి. బస్సు మాత్రము పెద్దవ్వినితో ముక్కలై పోయినది.

ముఖ్యంగా మెదక్ బస్సు డిపో పాత బస్సులే యిందుకు కారణం. ఈ బస్సులు కండెక్టర్లకు, డ్రయివర్లకు, ప్రయాణీకులకు వినుగును బుట్టించుచున్నవి సకాలానికి చేరవలసిన స్థలాలకు చేరలేకుండా పోవుచున్నవి. ఎండిన చొప్పవలె పాడైపోవుచుండిన యీ బస్సులు సకాలమునకు చేరవలసిన స్థలాలకు చేరలేకుండా పోవుచున్నవి రెండు మూడు గంటలకైన గమ్యస్థానమునకు చేరజాలకుండుట వలన కోర్టు వ్యవహారాలు ఆఫీసుల పనులు నెరవేరకుండా పోవుచున్నవి. ఇందువలన నష్టపడినవారెందరో కలరు. ఆర్ టి డి వారు మంచి బస్సులు ఏర్పాటు చేయకున్న ప్రజలాందోళన జరుపనిద్ధంగా యున్నారు. ప్రభుత్వమువారు శ్రద్ధచూప వలసియున్నది.

శ్రీచందుజీ (ప్రకాశ్ పిక్చర్స్) కుమారుడు చిరంజీవి కైలాసచంద్ (18) గురువారము రాత్రి ఢిల్లీలో మరణించినాడని తెలుపుటకు విచారించుచున్నాము.

నేడో రేపో కాంగోపై భద్రతా మండలి సమావేశం

కాంగో ప్రతినిధివర్గం రాకకై నిరీక్షణ

న్యూయార్క్, ఆగస్టు 19

కాంగో వివాదాన్ని 11 గురు సభ్యులుగల భద్రతా మండలి శనివారమో లేక ఆదివారమో చర్చించగలదు. కాంగో ప్రతినిధివర్గం ఇక్కడికి చేరుకోవడంపై భద్రతా మండలి సమావేశం ఎప్పుడు జరిగేది ఆధారపడి ఉంటుంది.

ఆఫ్రికా ఆసియా గ్రూపుకు సన్నిహిత వర్గాలు కాంగో సమస్యపై కాంగో ప్రతినిధివర్గం తమ అభిప్రాయాన్ని భద్రతా మండలిలోని సభ్యత్వ రాజ్యాల ప్రతినిధి వర్గాలకు బాగా విశదం చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నాయి. కాంగో ప్రతినిధి వర్గం న్యూయార్క్‌కు చేరుకున్న 24 గంటల తర్వాతగాని భద్రతా మండలి సమావేశం సాధ్యపడదు.

నాల్గు అగ్రరాజ్యాల ప్రతినిధులతో నేడు సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డు మాట్లాడినప్పుడు సమితి దళాలు కాంగోలో ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని వివరించారు. కాంగో ప్రభుత్వంనుండి పరిణామనను ఎదుర్కొనవలసి వచ్చే పరిస్థితిలో సమితి దళాలు ఎట్టి విధానాన్ని అవలంబించాల్సి ఉంటుందో నిర్ణయించవలసి ఉంటుందని కోరారు.

కాంగోనుండి బెల్జియం సైన్యాల ఉపసంహరణ చాలా నెమ్మదిగా జరుగుతున్నదని సోవియట్ ప్రధాన దెలిగేట్, హామర్‌షోల్డుకు తన అసంతృప్తిని వెల్లడించారు. హామర్‌షోల్డు ఇప్పటివరకు 8 వేల బెల్జియం సైనికులు ఉపసంహరింపబడినారని ఇక మిగిలిఉన్న సైనికుల సంఖ్య చాలా స్వల్పమని సోవియట్ ప్రతినిధికి తెలిపారు-

ఇండియాకు 27 దేశాలతో రేడియో టెలిఫోను సర్వీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భారత, ఇరాక్ దేశాల మధ్య సూటిగా రేడియో టెలిఫోనుసర్వీసు, రేడియో టెలిగ్రాఫ్ సర్వీసులూ, 25 రేడియో టెలిఫోను సర్వీసులూ, 12 రేడియో ఫొటో టెలిగ్రాఫ్ సర్వీసులూ వున్నాయి. అంటే యీ సర్వీసుల మొత్తం సంఖ్య 64. ప్రపంచంలో 27 దేశాలతో ఇండియాకు సూటిగా యీ రేడియో సర్వీసులున్నాయి ఆ దేశాల పేర్లివి:యునైటెడ్ కింగ్‌డం. సోవియటు రష్యా. యుగోస్లావియా, పోలండు, స్విట్జర్లాండు. యునైటెడ్ స్టేట్సు. ఈజిప్టు, తూర్పుఆఫ్రికా, ఆఫ్‌గానిస్తాన్, బహ్రైన్, ఇరాన్, ఏడెన్, ఇండోనీషియా, తాయ్‌లాండు, దక్షిణ వియత్నాం, ఉత్తర వియత్నాం, చైనా, జపాన్, హాంగ్‌కాంగ్, మలయా, బర్మా. ఆస్ట్రేలియా, ఇటలీ, జర్మనీ, రుమేనియా, ఇథియోపియా, సౌదీఅరేబియా, ఇరాక్.

ఢిల్లీకి సిక్కిం కాంగ్రెస్ ప్రతినిధివర్గం రాక

బాధ్యతాయుత ప్రభుత్వానికై అభ్యర్థన

కొత్తఢిల్లీ, ఆగస్టు 19

సిక్కిం నేషనల్ కాంగ్రెసు అధ్యక్షులు కాజిదోర్జి ఖాంగ్ సర్పా నాయకత్వంలో ఆరుగురు సభ్యుల ప్రతినిధి వర్గం ఢిల్లీకివచ్చినది. ఈ ప్రతినిధి వర్గం ఇక్కడ వారంరోజుల పాటు ఉండగలరు.

సిక్కింలోబాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనను కోరడంలోఇక్కడిరాజకీయ పక్షాల సానుభూతిని సంపాదించేందుకుగాను తాము ఇక్కడికి వచ్చినట్టు ఈ ప్రతినిధివర్గం తెలిపినది. సిక్కింలో రాజకీయ సంస్కరణలకయి తమ డిమాండ్లను ఈ ప్రతినిధివర్గం భారత ప్రధాని హోంమంత్రిలకు తెలుపగలదు నేడు ఈ ప్రతినిధివర్గం కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిని కలిసినది. పి. యస్. పి. అధ్యక్షులు అశోకమెహతా ఇతర రాజకీయ పార్టీల నాయకులను ఇది కలువగలదు.

కాంగోకు కెనడా ఆక్షేపణ

అట్టావా, ఆగస్టు 19

కాంగో రాజధాని లియోపాల్డివిల్లెలో ఘనా సైనికులు సమితిదళాలలోని కెనెడియన్ల బెల్జియన్‌లుగా అనుమానించి చేయి చేసుకొన్నందుకు కెనడాప్రధాని జాన్‌డిఫెన్‌బేకర్ తీవ్ర అక్షేపణను కాంగో ప్రభుత్వానికి పంపారు.

గద్వాల కళాశాలకు వైస్ ఛాన్సెలరు ప్రారంభోత్సవం

ఈ ప్రాచీన సంస్థాన పట్టణంలో మ్యూజియం ఏర్పాటుచేయాలని డా॥ పుట్టపర్తి

గద్వాల, ఆగస్టు 19

శ్రీరాజా కృష్ణరాం భూపాల్ విరాళముగా ఇచ్చిన భవనములో నిన్న గద్వాల ఆర్టు-సైన్స్ కళాశాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయము వైస్‌ఛాన్సెలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవము జరిపారు. ఈభవనముకాక మరో 25వేలు కూడా శ్రీకృష్ణరాం భూపాల్ కళాశాలకై ఇచ్చారు. హాస్టలు తదితర సౌకర్యాలకై స్థానిక వైశ్యకుటుంబము ఒకటి లక్షన్నర విలువచేసే భవనాన్ని విరాళముగా ఇచ్చింది.

శ్రీ డి. ఎస్. రెడ్డి కళాశాలను ప్రారంభిస్తూ కళాశాల ఉన్నత విద్యా ప్రమాణాల్ని పరిపోషించాలని ఆశించారు. ఆయన రాజాబహదూర్యాన్ని ప్రశంసించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు గద్వాల కళాశాల మంచి ప్రఖ్యాతికి రావాలన్నారు. కేంద్ర సహాయము లభింపజేసేట్లు కేంద్ర విద్యామంత్రి శ్రీమాలి వాగ్దానము చేశారనికూడా ఆయన అన్నారు.

రాజా శ్రీకృష్ణరాం భూపాల్ స్వాగతోపన్యాస మిచ్చారు. ప్రిన్సిపాల్ శ్రీసూర్యనారాయణ నివేదిక సమర్పించారు

గద్వాలలో చారిత్రక ప్రాముఖ్యాన్ని తెలియజరిచే మ్యూజియము ఏర్పాటు కావాలని పురావస్తుశాఖ డైరెక్టరు డా॥ పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు ప్రసంగిస్తూ సూచించారు.

శ్రీ పాగపుల్లా రెడ్డి ప్రభుత్వము గద్వాల కళాశాలకు 50 వేలు సహాయము చేయాలని కోరారు.

శ్రీ డి. కె. సత్యారెడ్డి (ఎం.ఎల్.ఏ.) త్వరలోనే యీకళాశాలను ఫస్టు గ్రేడ్ కాలేజి చేయాలన్న ఆశాంతవ్యక్త పరిచారు.

గద్వాల కళాశాల కొరకు ఉదారముగా విరాళాలు లభ్యమౌన్నట్లు తెలుస్తున్నది.

(మొదటిపేజి తరువాయి)

టకు తిండిలేక చాలా అవస్థపడుచున్నారు. ఈసమయములోనే రెవిన్యూ ఇనస్పెక్టరుగారు గుజ్జ గ్రామంకుపచ్చి నల్లగొండలో జరిపే స్వాతంత్ర్య దినోత్సవాలకు చందాలు ఇవ్వవలసినదిగా రైతులకు ఆదేశించినారు. కావున ప్రభుత్వము ఈపేద రైతుల శ్రేయస్సు దృష్ట్యా తగుచర్య గైకొని ఈసంవత్సరము భూమిశిస్తు మాఫీచేయించగలరని అభ్యర్థించుచున్నాను.

కోయిల్ సాగర్,డిండిప్రాజెక్టుల్లో జలాభావం

మహబూబ్‌నగర్, ఆగస్టు 19: దాదాపు రెండు మాసముల నుండి వర్షము లేకపోవుటవల్ల మహబూబు నగరం జిల్లా మొత్తములో ఆయా తాలూకాలలో చేలుఎండిపోయి రైతులకు చాలా కష్టము కలుగుచున్నట్లు తెలిసినది. కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ తాలూకాలలో ఇంతవరకు విత్తనాలు వేయబడలేదు మఖ్తల్, మహబూబు నగర్ తాలూకాలలో వేసిన జొన్న, శైద మొదలగు పైరులు కొంతవరకు మొలచి ప్రస్తుతము వర్షము లేనందున యెండిపోయినవి. కోయిల్ సాగర్, డిండిప్రాజక్టులలో నీరులేనందున వాటి వెనుక నున్న పరిచేలు యెండిపోవుచున్నవి. కొన్ని తాలూకాలలో మృగశిర కార్తిలో పడిన వర్షమునకు చెరువులు కుంటలునిండినవి. కానిప్రస్తుతమువాటిలోకూడా నీరులేక రైతులు ఇబ్బంది పడుచున్నారు. జిల్లా మొత్తములో వర్షాభావమువల్ల రైతులుబీద ప్రజలు నిరుత్సాహ పడుచున్నారు. కొన్ని గ్రామాలలో వర్షమునకై దైవ ప్రార్థనలు పూజలు, [illegible] యీ వరకే ప్రచురించి ఉన్నాం సం॥)

వ్యక్తుల ఆదాయాలపై పరిమితి తీర్మానం

లోకసభలో తోసివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 19

వ్యక్తిగత ఆదాయాలపై కూడా పరిమితి విధించాలన్న ఒక కాంగ్రెసు సభ్యుని తీర్మానాన్ని యీవేళ లోకసభ 80 - 24 ఓట్లతో త్రోసివేసింది.

ఈతీర్మానం లోకసభలోకాంగ్రెసు వారితో సహా అన్ని వర్గాలవారి అభినందనల్ని పొందగలిగింది.

రెవెన్యూ పౌర వ్యయాల మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానోద్దేశం మంచిదే గాని అధికోత్పత్తి సాధించాల్సిన యీ అవసరంలో ఆదాయాలపై పరిమితి ఉంచితే ఆశయం దెబ్బతింటుందనీ ఎలాగూ పన్నులద్వారా ఆదాయాల వ్యత్యాసాల్ని ప్రభుత్వం తొలగిస్తూనే ఉందనీ అన్నారు.

చున్నవి. వారములోజులక్రిందటమహబూబునగరములో పెద్ద చెరువుపైన వరదపాయన ఉత్సవము జరుపబడినది.

గద్వాలఅలంపురంతాలూకాల్లో రెండంగుళాలే వర్షపాతం

గద్వాల, ఆగస్టు 19: గద్వాల అలంపురం ఉభయతాలూకాల గ్రామాలలో 1952 సంవత్సరం లగాయతు 1956 సంవత్సరమువరకు చెరువులు కుంటలు యేకమగు సంతటి అతివృష్టితోనూ